REGD NO : APTEL 16144

# జన స్వరం పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com


మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 130 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 22-11-2024 | పేజీలు : 6

# ఇక మీ ఆటలు సాగవ్!

- అసెంబ్లీలో సీఎం హెచ్చరిక
- 'రాజకీయ' నేరగాళ్ల భరతం పడతా: సీఎం
- తల్లి, చెల్లి వ్యక్తిత్వాన్ని కించపరిచిన వ్యక్తిని వెనకేసుకొస్తావా?
- వర్రా వాడిన భాషను నా నోటితో ఉచ్చరించలేను
- వీళ్లకు మనస్సాక్షే లేదు.. బాబాయి హత్యను మొదట గుండెపోటన్నారు
- చంపారని తేలాక 'నారాసుర రక్తచరిత్ర' అంటూ డ్రామాలు
- కోడికత్తి, గులకరాయి కేసులూ ఈ కోవలోవే
- ఇలాంటి రాజకీయాలను జీవితంలో చూడలేదు
- మాఫియాలను అరికట్టేందుకు పటిష్ఠ చట్టాలు
- నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం
- ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో అది చేసి చూపిస్తాం.
- అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. అదే వారికి చివరి రోజవుతుంది.
- దళిత మహిళ అయిన ప్రస్తుత హోం మంత్రికే రక్షణ లేకపోతే రాష్ట్రంలో ఇంకెవరికి ఉంటుంది?
- డీజీపీ, హోం సెక్రటరీ, డిప్యూటీ సీఎం.. ఎవరైనా సరే పేటీఎం బ్యాచ్‌కు లెక్కలేదు.
- ఏమిటీ విచ్చలవిడితనం?
- గత ప్రభుత్వంలో కొంత మంది సీనియర్ పోలీసు అధికారులు వ్యవస్థకే మచ్చ తీసుకొచ్చారు.
- అలాంటి వారిని సస్పెండ్ చేసి చర్యలు తీసుకుంటున్నాం.
- తప్పు చేసినవారెవరినీ ఉపేక్షించం.
- ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, నవంబరు 21 (జనస్వరం) :** 'ఇష్టానుసారంగా చేస్తే.. ఇకపై మీ ఆటలు సాగవ్! రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుల భరతం పడతా. రౌడీలు, భూ కబ్జాదారులు, సంఘ విద్రోహ శక్తులు గుండెల్లో రైళ్లు పరుగెత్తించే కఠినమైన చట్టాలను అమలు చేస్తాం. ఎవరైనా తప్పుచేయాలంటే భయపడే పరిస్థితి తీసుకొస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. 'షర్మిల వైఎస్ఆర్‌కు పుట్టిన బిడ్డ కాదు.. వైఎస్ విజయమ్మకు పుట్టిన బిడ్డ మాత్రమే' అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తన కన్నతల్లి, తోడబుట్టిన చెల్లెలి వ్యక్తిత్వాన్ని డ్యామేజ్ చేసిన వర్రా రవీందర్‌రెడ్డిని మాజీ సీఎంగా పనిచేసిన వ్యక్తి సమర్థిస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై ఆయన మండిపడ్డారు. వర్రా వాడిన భాషను తన నోటితో ఉచ్చరించలేనన్నారు. 'అలాంటి భాషను వాడిన వ్యక్తిని వెనకేసుకొస్తావా? అతడి పేరుతో వేరే వాళ్లు పోస్టులు పెట్టారని చెబుతావా' అంటూ జగన్‌ను నిలదీశారు. తనపై అసభ్యకర పోస్టులు పెట్టిన కేసులో అవినాశ్‌రెడ్డిని కూడా అరెస్టు చేయాలని షర్మిల డిమాండ్ చేస్తున్నారని గుర్తు చేశారు. గురువారం శాసనసభలో భూ ఆక్రమణల నిరోధక బిల్లు, పీడీ యాక్టు సవరణ బిల్లుపై చర్చసందర్భంగా సీఎం మాట్లాడారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ ఆర్గనైజ్డ్‌గా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడుతూ ఆడవాళ్ల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ కార్పొరేషన్‌లో వైసీపీ మనుషులను పెట్టి ఒక వ్యవస్థను తయారు చేశారని.. వారి అడ్రసులు తెలియకుండా సోషల్ మీడియా ద్వారా దాడికి తెగబడుతున్నారని విమర్శించారు. 'ఇదంతా చూస్తుంటే మనసు వికలమైపోతోంది. నిద్రకూడా రావడం లేదు. ప్రజలకు సేవ చేయడానికి వచ్చినవారు ఇన్ని అవమానాలు పడాలా? మొన్ననే విశాఖపట్నంలో ఒక అమ్మాయి నగ్న ఫోటోలు తీసి.. ఆమె జీవితాన్ని నాశనం చేశారు. వాళ్లు మనుషులా? మృగాలా' అని విరుచుకుపడ్డారు. పీడీ యాక్టుకు పదును పెడుతున్నామన్నారు. తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న



చట్టాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. కల్తీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు మొదలుకొని రేషన్ బియ్యం స్మగ్లింగ్, ఇసుక మాఫియాలను అరికట్టేందుకు పటిష్ఠ చట్టాలు తీసుకొచ్చి నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తామని స్పష్టం చేశారు. వాళ్లు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని.. తప్పు చేయాలంటే భయపడే పరిస్థితి తీసుకొస్తామని ప్రకటించారు. ఇంకా ఏమన్నారంటే..

**వివేకా హత్యపై డ్రామాలు**

'వివేకా హత్య జరిగినప్పుడు నేనే సీఎంను. ఆయన గుండెపోటుతో చనిపోయాడని ఆరోజు ఉదయమే నాకు మెసేజ్ వచ్చింది. అది 'సాక్షి' మెసేజే. పోలీసు వ్యవస్థతోపాటు అధికారులూ అదే చెప్పారు. వివేకా గుండెపోటుతో చనిపోయాడని విజయసాయిరెడ్డి కూడా ఉదయమే ప్రెస్‌మీట్‌లో చెప్పారు. నేనూ నమ్మాను. అది ఎన్నికల సమయం. హెలికాప్టర్లు ఉన్నాయి. సొంత బాబాయి చనిపోతే జగన్ వెంటనే వెళ్లాలి కదా! మధ్యాహ్నం వరకు వెళ్లలేదు. ఈలోపే హత్య జరిగిన రూము, బాత్‌రూములను క్లీన్ చేసేశారు. వివేకా భౌతిక కాయాన్ని క్లీన్ చేసి బాక్స్‌లో పెట్టేశారు. స్థానిక సీఐని మేనేజ్ చేసేశారు. అయితే వివేకా కూతురికి అనుమానం వచ్చి తన తండ్రి శవానికి పోస్టుమార్టం చేయాలని కోరింది. పోస్టుమార్టం సమయంలో వివేకా తలపై గాట్లు బయటపడ్డాయి. దాంతో జగన్ డ్రామాలు మొదలు పెట్టాడు. మర్నాడు ఆయన పత్రికలో 'నారాసుర రక్త చరిత్ర' అంటూ కథనాలు రాశారు. వీళ్లకసలు మనస్సాక్షే లేదు. కోడికత్తి కేసు, మొన్న ఎన్నికల ముందు జరిగిన గులకరాయి కేసు కూడా ఇలాంటివే. ఇలాంటి రాజకీయాలను నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు.

**శాంతి భద్రతలతోనే రాష్ట్రాభివృద్ధి**

రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. టూరిజం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నాం. గంజాయి సమస్య పెద్ద సవాల్‌గా మారింది. గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్.. విశాఖపట్నంలోనే. జగన్ ఐదేళ్లలో ఒక్కసారైనా దీనిపై సమీక్ష చేయలేదు. దాంతో ఇళ్ల దగ్గర కూడా గంజాయి సాగు చేసే పరిస్థితి. కాలేజీలకు కూడా విస్తరించింది. విదేశాలకూ ఎగుమతి చేశారు. రాష్ట్రంలో ఎక్కడ.. ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటోంది. ఈ బ్యాచ్‌లకు పకడ్బందీ నెట్‌వర్క్ ఉంది. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే.. మా టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడి చేశాయి. గంజాయి కట్టడికి సమయం పడుతుందని ఎన్నికల ముందే చెప్పాను. పిల్లలు మత్తుకు అలవాటు పడి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అలాంటివారిపై జనం తిరుగుబాటు చేయాలి.

**పోలీసు వ్యవస్థ ప్రక్షాళన**

పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నాం. 6వేలకు పైగా కానిస్టేబుళ్లను రిక్రూట్ చేస్తాం. జిల్లాకో సైబర్ పోలీసు స్టేషన్ పెడతాం. 2,812 కొత్త వాహనాల కొనుగోలుకు రూ.280 కోట్లు మంజూరు చేశాం. పోలీసులకు గత ప్రభుత్వం చెల్లించాల్సిన వివిధ బకాయిలు రూ.859 కోట్లను దశల వారీగా క్లియర్ చేస్తాం. రూ.90 కోట్లతో పోలీసు బలగాల ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నాం. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం, ఇతర కార్యక్రమాల నిర్వహణకు రాజధానిలో ఐదెకరాలు కేటాయిస్తాం.

**భూ కబ్జాలకు పాల్పడితే 14 ఏళ్లు జైల్లోనే..**

గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు ఇష్టానుసారంగా భూ కబ్జాలకు పాల్పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో మోసాలకు తెరతీశారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ ఆక్రమణలపై 8,305 ఫిర్యాదులు రాగా.. అవన్నీ 22ఏ కేసులు, భూ కబ్జాలకు సంబంధించినవే. అందుకే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయగానే ఈ నల్లచట్టాన్ని రద్దు చేస్తూ ఫైల్‌పై సంతకం చేశాను. కఠినమైన గుజరాత్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న చట్టాలను అధ్యయనం చేసి భూ ఆక్రమణల చట్టంలో సవరణలు తీసుకొచ్చాం. ఇక మీదట ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడినా.. బెదిరింపులకు దిగినా.. బాధితులు కేసు పెడితే కబ్జాదారులు 10 నుంచి 14 ఏళ్ల పాటు జైల్లో మగ్గాల్సిందే. భూ ఆక్రమణల కేసులను 6 నెలల్లోపు పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి.. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కూడా నియమిస్తాం. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై చాలా కఠినంగా వ్యవహరిస్తాం.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

**పవన్, అచ్చెన్న, భరత్ స్పష్టీకరణ**

**అమరావతి, నవంబరు 21 (జనస్వరం) :** విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తేలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, టీజీ భరత్ స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ అంశాన్ని త్రికరణ శుద్ధిగా ఆపి ఉంటే ఈ రోజు ఆ ప్రశ్నే వచ్చేదే కాదని శాసనమండలిలో వైసీపీ సభ్యులకు పవన్ కల్యాణ్ చురక వేశారు. గురువారం మండలిలో స్టీల్ ప్లాంట్ అంశంపై వాడివేడిగా చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో వైసీపీ ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్ మాట్లాడారు. ప్రైవేటీకరణ కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసే ఉద్దేశమే లేదన్నారు. అయితే అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని శాసనమండలిలో తీర్మానం చేయాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. అసలు చేసే ప్రసక్తే లేనప్పుడు తీర్మానం ఎందుకని కూటమి సభ్యులు నిలదీశారు. దీంతో మంత్రులు, వైసీపీ సభ్యుల మధ్య మాటల



యుద్ధం జరిగింది. వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, దానికి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అలాంటప్పుడు తీర్మానం చేపట్టాల్సిన అవసరంలేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేసే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర మంత్రి కుమారస్వామి సైతం స్పష్టంగా ప్రకటించారన్నారు. టాటాతో టై అప్ చేసుకుని వ్యాపారం అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందన్నారు. కార్మిక సంఘాల నేతలు గత ప్రభుత్వంలో సీఎం జగన్ దగ్గరకు వెళితే భూములమ్మి అప్పులు తీర్చుకోమన్నారని చెప్పారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గతంలో విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని, అప్పటి ప్రధాని వాజపేయి వద్దకు చంద్రబాబు వెళ్లి 1200 కోట్లు గ్రాంట్‌గా తీసుకువచ్చి ఆపారన్నారు.

అమిత్‌షాను కోరా: పవన్ కల్యాణ్

ఉక్కు ప్రైవేటీకరణ అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ప్రకటన చేయాలని మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు సూచించారు. దీంతో సభలో పవన్ మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసే ప్రసక్తేలేదని, ప్రైవేటీకరణ చేయవద్దని తాను కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి కోరానని చెప్పారు. కాగా ప్లాంట్ భూములు వేలం వేసేందుకు ఇప్పటికే ప్రకటనలు జారీ చేశారని విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్


- శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం
- తీర్మానం కాపీ హైకోర్టు, కేంద్రానికి పంపుతాం
- త్వరలోనే బెంచ్ ఏర్పాటు: చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 21 (జనస్వరం) :** రాయలసీమ ముఖద్వారమైన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని శాసనసభ గురువారం ఏకగ్రీవంగా తీర్మానంచేసింది. ప్రాంతాలకు అతీతంగా శాసనసభ్యులు కర్నూలులో బెంచ్ ఏర్పాటును హర్షధ్వానాలతో ఆమోదం తెలిపారు. దీంతో తీర్మానం ఏకగ్రీవ ంగా ఆమోదం పొందిందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అసెంబ్లీ తీర్మానం కాపీని త్వరలో హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వీలైనంత త్వరగా కర్నూలులో బెంచ్ ఏర్పాటవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం భోజన విరామం తర్వాత సభలో న్యాయశాఖ మంత్రి ఎన్ఎమ్‌డీ ఫరూఖ్ కర్నూలులో బెంచ్ ఏర్పాటు కోరుతూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ జరిగింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన సభ్యులు మాట్లాడారు. చివరగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తీర్మానాన్ని బలపరచి ఆమోదించాలని కోరారు. స్పీకర్ జోక్యం చేసుకొని తీర్మానాన్ని సమర్థించేవారెవరు అనగా సభ్యులు ఏకగ్రీవంగా బలపరిచారు.

తల్లి, చెల్లిని దూషించినా పట్టించుకోలేదు..

జగన్ తన సొంత తల్లి, చెల్లిని అసభ్యంగా దూషించినా పట్టించుకోలేదని సీఎం చంద్రబాబు విమర్శించారు. షర్మిలపై వర్రా రవీంద్రారెడ్డి చేసిన పోస్టుల గురించి తన నోటితో తాను చెప్పలేనని అన్నారు. అసెంబ్లీలో ప్రస్తావించడానికి వీల్లేకుండా వర్రా పోస్టులు పెట్టాడని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్రా పేరుతో వేరే వాళ్లు పోస్టులు పెట్టారని జగన్ అంటున్నారని.. ఇంకా రవీంద్రారెడ్డిని వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత పైనా అసభ్యకర పోస్టులు పెట్టారని సభ దృష్టికి తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు. అవినాష్ రెడ్డిపై కేసు పెట్టాలని షర్మిల డిమాండ్ చేస్తున్నారని సీఎం తెలిపారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 22 నవంబర్ 2024,

తిథి : బహుళా సప్తమి (రా.06:10 వ.కు)

నక్షత్రం : ఆశ్లేష (సా.05:11వ.కు),

బ్రహ్మ ముహూర్తం : తె.04:34ల తె.05:22,

రాహుకాలం : ఉ.10:20ల నుండి ఉ.11:43,

యమగండం : మ.02:30ల మ.03:53

వర్జ్యకాలం : తె.05:10ల ఉ.07:06,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 22 నవంబర్ 2024

ఫజర్ : తెల్లవారుజామున గం. 05:10

సూర్యోదయం : ఉదయం గం. 06:24

జొహర్ : మధ్యాహ్నం గం. 12:03

అసర్ : సాయంత్రం గం. 03:16

మఘ్రిబ్ : సాయంత్రం గం. 05:40

ఇష : రాత్రి గం. 06:56




జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# పెద్దిరెడ్డికి షాక్.. జనసేనకే పీఏసీ ఛైర్మన్

## ఎడిటోరియల్

**పవన్ ఛాయిస్ పులవర్తి...**


పీఏసీ ఛైర్మన్ ఎంపికలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రతిపక్షానికి దక్కే పీఏసీ ఛైర్మన్ పదవి ఈ సారి కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేనకు దక్కనుంది. వైసీపీకి సభ లో సంఖ్యా బలం లేకపోవటంతో జనసేనకు ఈ పదవి ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగా జనసేన నుంచి భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు పేరు పవన్ సూచించారు. ఇక, ఆయన పేరు ప్రకటన లాంఛనంగానే కనిపిస్తోంది.

**కీలక పరిణామాలు**

అసెంబ్లీ వేదికగా పీఏసీ ఎన్నికలో అనేక అనూహ్య మలుపులు చోటు చేసుకున్నాయి. ఈ పదవి వాస్తవంగా ప్రతిపక్షానికి ఇవ్వటం ఆనవాయితీ. అయితే, ప్రతిపక్ష హెూదా వైసీపీకి దక్కలేదు. సభలో కనీసం 18 మంది ఉంటేనే ఈ హెూదా దక్కనుంది. అదే విధంగా పీఏసీ సభ్యుల ఎన్నిక కోసం ఈ రోజు నామినేషన్లు స్వీకరించారు. వైసీపీ నుంచి అసెంబ్లీ కోటాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మండలి నుంచి మరో ముగ్గురు నామినేషన్లు దాఖలు చేసారు. ఒక దశలో ఆనవాయితీ ప్రకారం వైసీపీ ప్రతిపక్ష పార్టీ హెూదా లేకపోయినా.. ఆ పార్టీకే పీఏసీ ఇస్తారనే వాదన వినిపించింది.

**వైసీపీకి నో ఛాన్స్**

కానీ, అనూహ్యంగా చివరి నిమిషంలో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. మొత్తం సభ్యుల స్థానాలకు కూటమి నుంచి మొత్తం 12 స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నామినేషన్ల పైన ఓటింగ్ జరగనుంది. శాసనసభ నుంచి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పెద్దిరెడ్డికి స్థానం దక్కే అవకాశం లేదు. శాసన మండలిలో వైసీపీకి బలం ఉండటంతో అక్కడ నుంచి ఇద్దరికి పీఏసీ కమిటీలో స్థానం దక్కే ఛాన్స్ ఉంది. అయితే, పీఏసీ ఛైర్మన్ అయ్యే వ్యక్తి ఎమ్మెల్యే అయి ఉండాలి అనే నిబంధనతో వైసీపీకి పీఏసీ ఛైర్మన్ పదవి దాదాపు లేదనే తెలుస్తోంది. దీంతో, కూటమిలో ఒప్పందంలో భాగంగా ఈ పదవి జనసేనకు కేటాయించనున్నారు.





**పవన్ ఛాయిస్ రామాంజనేయులు**

స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు టీడీపీ తీసుకోవటంతో...పీఏసీ ఛైర్మన్ పదవి జనసేనకు ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఈ పదవికి జనసేన నుంచి పవన్ సూచించిన వారికి పదవి ఇచ్చేలా చంద్రబాబు సమాచారం ఇచ్చారు. తొలుత మాజీ మంత్రి కొణతాల పేరు తెర మీదకు వచ్చింది. అయితే, స్పీకర్ అదే జిల్లా వారు కావటంతో.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పేరు పవన్ సూచించారు. దీంతో, పీఏసీ ఛైర్మన్‌గా రామాంజనేయులు ఎంపిక లాంఛనంగా మారింది. గతంలో టీడీపీ నుంచి పని చేసిన రామాంజనేయులు తాజా ఎన్నికల్లో జనసేన నుంచి గెలుపొందారు.



ఎస్.జయప్రకాశ్
సీనియర్ జర్నలిస్ట్
నంద్యాల

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు




**నంద్యాల, నవంబర్ 21 (జనస్వరం) :** స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు గురువారం జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెఎల్ఎన్ రెడ్డి, కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి, సెక్రటరీ జి. విజయ కుమారి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కాంత్, శ్రావణ కుమారి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమం గిరిజన స్వాతంత్ర సమరయోధుల గౌరవార్థం ప్రతి సంవత్సరం జరుపుకుంటామన్నారు. బిర్సా ముండా జయంతి దేశవ్యాప్తంగా గిరిజన సంఘాలు దేవుడిగా భావించే బిర్సా ముండా జయంతిని జన జాతీయ గౌరవ్ దివస్ జరుపుతున్నట్లు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పేర్కొంది. బిర్సా ముండా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త. దేశంలో ప్రముఖ గిరిజన నాయకుడు. బ్రిటిష్ వలస ప్రభుత్వ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకం గా ధైర్యంగా పోరాడిన గిరిజన నాయకుడన్నారు. గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని మన కళాశాల ప్రాంగణంలో చేపట్టారు, మొక్కలు నాటడం మాత్రమే కాదు వాడిని సంరక్షించుకోవడం కూడా మన బాధ్యత అని తెలిపారు.మొక్కలు అనేవి మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యా ర్థులతో కూడా మొక్కలు నాటించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సేవ రత్న అందుకున్న నాగేంద్ర చౌదరి దంపతులు



**జగ్గంపేట, నవంబర్ 20 (జనస్వరం) :** జగ్గంపేటకు చెందిన ఆధ్యాత్మిక సేవకులు, సేవ తత్పరులు కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, కార్యదర్శి సత్య భారతి దంపతులకు సేవ రంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో శ్రీ సూర్య కళాశాల ప్రాంగణంలో శ్రీ శివానంద చారిటబుల్ ట్రస్ట్, విష్ణు దేవానంద స్వామీజీ, ఆధ్వర్యంలో సేవా రత్న బిరుదు అందించి జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సేవకు సైనికుడిగా దాతృత్వానికి అభినవ కర్ణుడిగా ఆయన చేస్తున్న సేవలను అభినందిస్తున్నామని, సనాతన ధర్మం కోసం గోవుల రక్షణ కోసం, పాటుపడుతూ స్వామీలు భవానీలు పాదయాత్రలు చేస్తుంటే వారికి వసతి భోజన సదుపాయం కల్పిస్తూ హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకెళతున్న నాగేంద్ర చౌదరి దంపతులు అభినందనీయులుగా గుర్తించి వారికి సేవా రత్న బిరుదు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూర పీఠాధిపతి పొడుగు ప్రసాద్ ఆచార్యులు భారతీయ ధర్మ పరిషత్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షులు సాయి శర్మ ముమ్మిడివరపు లలిత బాబు మానేపల్లి వీర్రాజు గుప్తా బొండాడ రాజేష్ పులపర్తి శంకర్ అజయ్ పీఎస్ఆర్ స్వామి ముచ్చుపల్లి వీర్రాజు కొట్టేటి సత్తిబాబు కురుమళ్ళ శ్రీను రెడ్డి సాయి రుచి హెూటల్ మోహన్ సాయి కృష్ణ స్టాఫ్ పాల్గొన్నారు.

## క్లిష్టమైన ప్రసవాల నిర్వహణపై వైద్య సదస్సు




**నంద్యాల, నవంబర్ 21 (జనస్వరం) :** నంద్యాల ఐ.ఎం.ఎ అనుబంధ విభాగం మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో స్థానిక మధు మణి ఆసుపత్రి సమావేశ భవనంలో గురువారం నంద్యాల జిల్లా ప్రాంత వైద్యులకు క్లిష్టమైన ప్రసవాలు ఎదుర్కొనే సమస్యలు అనుసరించాల్సిన నూతన వైద్య విధానాలు అన్న అంశంపై వైద్య సదస్సు నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన, మిషన్ పింక్ హెల్త్ రాష్ట్ర శాఖ కార్యదర్శి, లైఫ్ హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ లక్ష్మీ సౌజన్య నిర్వహణలో జరిగిన సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలలో పచ్చకామెర్లు, థైరాయిడ్ సమస్యలు, తలసీమియా తదితర సమస్యలు ఉన్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయవలసిన పరీక్షలు, అందించవలసిన వైద్య విధానం గురించి లైఫ్ హాస్పిటల్‌లో స్త్రీ వ్యాధి నిపుణులుగా పని చేస్తున్న డాక్టర్ హేమలత, డాక్టర్ పుష్పలత, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ మధువాణి, డాక్టర్ స్రవంతి మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మహిళా విభాగం నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణకుమారి,డాక్టర్ సుష్మ అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నియంత్రణలో జిల్లాకు రెడ్ మార్క్

- బాల్య వివాహాలు చేస్తే కేసులు నమోదు
- బాలికల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించండి
- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



**నంద్యాల, నవంబర్ 21 (జనస్వరం) :** బాల్యవివాహాలను నియంత్రించడంలో జిల్లా అధికారులు విఫలమయ్యారని రాష్ట్రస్థాయిలో జిల్లాకు రెడ్ మార్కు లభించడం దురదృష్టకరమని, కిశోరి వికాస కార్యక్రమం కింద బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి ఉన్నత స్థాయి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని కోపరేటివ్ ఫంక్షన్ హాల్‌లో కిశోరి వికాస కార్యక్రమం కింద క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి ఇచ్చే జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి, డిఎల్డిఓ శివ నాగిరెడ్డి, డివిఈఓ సునీత, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, వైద్య సిబ్బంది తదితరులు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కిశోరి బాలికలకు సరైన విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే గురుతర బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమం, వైద్య సిబ్బంది, పంచాయతీ, సచివాలయ వ్యవస్థ తదితర పెద్ద యంత్రాంగం ఉండి బాల్య వివాహాలు నిరోధించడంలో వెనకబడి ఉన్నామన్నారు. గత నాలుగు నెలల్లో ఒక్క బాల్య వివాహం జరుగుతున్నట్లు క్షేత్రస్థాయి సిబ్బంది నుండి ఎలాంటి సమాచారం లేదని, కలెక్టర్ దృష్టికి వచ్చిన సమాచారంతోనే సిబ్బందిని అప్రమత్తం చేసి బాల వివాహాలను నిరోధించగలిగామంటే సిబ్బంది పనితీరు అర్థమవుతోందన్నారు. పనితీరు మెరుగుపరుచుకుని చిత్తశుద్ధితో విధులు నిర్వహించే పరిస్థితికి రావాలన్నారు. బాల్య వివాహాలు చేయొద్దని ఎంత కౌన్సిలింగ్ ఇచ్చినా వినే పరిస్థితిలో లేని తల్లిదండ్రులు, అత్తమామలపై కేసులు నమోదు చేయడంతో పాటు లక్ష రూపాయల అపరాధ రుసుము విధించే విషయాన్ని ఇదే వేదిక నుంచి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కలెక్టర్ ఆవేదనతో స్పష్టం చేశారు. జిల్లాలో సెక్స్ రేషియో కూడా తక్కువగా ఉందని ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్ చేయించే పరిస్థితికి వచ్చారని ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి అవగాహన తల్లిదండ్రులలో కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయ లోపం వల్లే మాతృ, శిశు మరణాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. స్త్రీ శిశు సంక్షేమ, వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీ, బాలింతల విషయంలో అప్రమత్తంగా ఉండి నిత్యం పర్యవేక్షిస్తుండాలని కలెక్టర్ తెలిపారు. యుక్త వయసులో ఉండే అమ్మాయిలకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించే విధంగా బాధ్యతగా తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కలెక్టర్ సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా సామర్థ్యం ఉండదని తత్ఫలితంగా కుటుంబ కలహాలు, గొడవలకు దారితీసి చిన్నాభిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కుబడి రీతిలో విధులు నిర్వహిస్తున్నామన్న రీతిలో కాకుండా అకుంఠిత దీక్షతో విధులు నిర్వహించాలన్నారు. మార్పు అనేది వెంటనే రాదని... నిరంతరాయంగా సమిష్ఠ కృషి చేస్తూ ఉంటే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. హైస్కూలు పిల్లలు సైతం చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం వుందని కలెక్టర్ తెలిపారు. ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ చే మండల స్థాయి ట్రైనర్లు, క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణ శిక్షణ ఇచ్చి గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఉద్బోధించారు. అనంతరం కిశోర బాలల పరిరక్షణపై ముద్రించిన పుస్తకాన్ని, గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నేడు వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల పుట్టినరోజు వేడుక



**దెందులూరు, నవంబర్ 21 (జనస్వరం) :** ఆర్‌సిఎం ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల పుట్టినరోజు వేడుకను సెంట్ జాన్స్ విద్యా సంస్థలు స్వచ్ఛంద సంస్థలు విద్య వైద్య సామాజిక సేవా రంగాల ప్రతినిధులు సమక్షంలో శుక్రవారం సోమవరప్పాడు సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లో నిర్వహించారు. 1962 నవంబర్ 22న పశ్చిమాల డేవిడ్, మరియమ్మ దంపతులకు పి.బాల జన్మించారు. విద్యాభ్యాసం అనంతరం 1987 అక్టోబర్ 29న గురుపట్టాభిషేకం పొందారు. ధర్మాజీగూడెం రాళ్లకుంట కతీడ్రల్ విచారణలో గురువుగా ఏలూరుపేట ప్రొక్యురేటర్ ఏలూరుపేట జ్యోతిర్మయి డైరె క్టర్గా పనిచేసి అందరు మన్ననలను పొందారు. కోస్తా జిల్లాలలో దంత వైద్య రంగంలో అధునాతన పరికరాలతో నిపుణులైన వైద్యులు సిబ్బందితో విప్లవాత్మక వైద్య సేవలు అందిస్తున్న దుగ్గిరాలలోని సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల వైద్యశాల ఏర్పాటుకు ఫాదర్ బాల ప్రధాన కారకులు. ఏలూరు పీఠం ప్రథమాధిపతి ములగాడ జాన్‌కు నమ్మకపాత్రునిగా ప్రస్తుత పీఠాధిపతి పొలిమేర జయరావు కు ఉత్తమ సహాయకునిగా అందిస్తున్న సేవలు ఆదర్శనీయం. నిరాడం భరత అపార అనుభవం ప్రేమ సేవలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ ఫాదర్ పి బాలగా సర్వత్ర కొనియాడబడుతున్నారు. ఫాదర్ బాల కుటుంబంలో ఐదుగురు వివిధ అంశాల్లో పరిశోధనలు చేసి డాక్టరేట్లు తీసుకోవడం ప్రత్యేక రికార్డ్. ప్రస్తుతం సోమవరప్పాడు సెయింట్ జాన్స్ డిఈడి కళాశాల ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ గా ఏలూరు పీఠం వికార్ జనరల్గా పనిచేస్తున్నారు. పేదల పెన్నిధిగా ఐక్యత పెంపొందించేందుకు మార్గదర్శిగా27 సంవత్సరాలుగా ఏలూరు పీఠం పరిధిలో ఆధ్యాత్మిక విద్య వైద్య సేవ మౌలిక వసతులు కల్పన లో ఫాదర్ బాల అందించిన సేవలు ప్రశంసనీయం.

**క్రీస్తుతో 13140 రోజులు సుదీర్ఘ ప్రయాణం**

క్రీస్తులో ఆధ్యాత్మికంగా 13140 రోజులు సుదీర్ఘంగా ప్రయాణం చేయడం తనకు ఆశీర్వాదంగా భావిస్తున్నానని సర్వేశ్వరుని దీవెనలు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో తాను పయనిస్తున్నానని, 13140 రోజుల ఆధ్యాత్మిక సేవకు ప్రతి ఒక్కరికి తాను కృతజ్ఞుడునై ఉంటానని వికార్ జనరల్ ఫాదర్ బాల అన్నారు.

## మానవతా వారిచే విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**దెందులూరు, నవంబర్ 21 (జనస్వరం) :** మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చదువులో అత్యంత ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రతిభా అవార్డులు ఇవ్వడం జరుగుతుందని మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. రామన్నగూడెం హైస్కూల్లో కెరీర్ గైడెన్స్, ప్రతిభా పురస్కారాలు రామన్నగూడెం హైస్కూల్లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు చే కెరీర్ గైడెన్స్ క్లాస్ నిర్వహించి గత సంవత్సరం 6 7 8 9 తరగతులలో ప్రథమ ద్వితీయ స్థానములు సాధించిన వారికి రూ.1000, 500 చొప్పున నగదు జ్ఞాపిక ప్రశంసా పత్రం మొత్తం రూ9000ల విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమానికి మానవతాధ్యక్షులు జయరామచంద్ర రామారావు ప్రధానోపాధ్యాయులు శ్రీరంగం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## బాలల హక్కులు చట్టాలపై పోతునూరు హై స్కూల్‌లో అవగాహన సదస్సు



**దెందులూరు, నవంబర్ 21 (జనస్వరం) :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ఏలూరు జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని పోతునూరు గ్రామంలో ఉన్నటువంటి జడ్పీహెచ్ స్కూల్‌లో విద్యార్థులకు బాలల చట్టాలు మంచి చెడు స్పర్శ బాల కార్మిక వ్యవస్థపై బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహించిన వారు చట్టపరంగా శిక్ష అర్హులు అవుతారని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 0 నుండి 18 సంవత్సరాలోపు పిల్లలు ఎవరైనా ఆపదలో ఉన్నట్లయితే బాల్యవివాహాలు జరిగిన వెంటనే 1098 సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు యూనిట్ సిబ్బంది ఎస్. సునీత, సిహెచ్ మాధవి. వై.రాజ్ కుమార్ గృహ మేనేజర్ కే భార్గవి సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడీ టీచర్స్ స్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సబ్సిడీ బకాయిలు చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి**



**ఏలూరు, నవంబర్ 21 (జనస్వరం) :** ఆయిల్ పామ్, కోకో తదితర మొక్కలు, దొండ పందిళ్ళు, ఇతర ఉద్యాన పంటల సబ్సిడీ బకాయిలు నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి రైతులకు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం హాలులో ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డి.డి) ఎస్. రామ్మోహన్ కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ బకాయిలు చెల్లించకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆయిల్ పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. అయితే రైతులకు అధిక దిగుబడులు వచ్చే ఆయిల్ పామ్ విత్తనాలను అభివృద్ధి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఆయిల్ పామ్ మొక్కలు కొరత లేకుండా చూడాలన్నారు. ఉద్యాన పంటలకు తెల్ల దోమ వంటి తెగుళ్లు ఆశించి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్ల నివారణకు సామూహిక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యాన పంటల రైతులు పాల్గొన్నారు.

జనస్వరం
www.janaswaram.com
తెలంగాణ

# అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ స్పందిస్తారా ?

- మున్సిపల్ అధికారులకు అధికారాలు ఎందుకు ?
- ఫుట్ పాత్‌లను ఆక్రమించి జోరుగా వ్యాపారాలు
- రెండుసార్లు నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్న మున్సిపల్ అధికారులు
- కమిషనర్‌ని అడుగుతే టిపిఓ.. టిపిఓవి అడుగుతే కమిషనర్
- కాలయాపన చేస్తున్న మున్సిపల్ అధికారులు
- మురుగు కాలువ కబ్జా చేసిన రెస్టారెంట్ నిర్మాణంపై కమిషనర్ ఎందుకు స్పందించరు ?
- మురుగు కాలువను ఆక్రమించి రెస్టారెంట్ నిర్మాణం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ప్రారంభోత్సవం అయ్యేదాకా కాలయాపన చేసిన మున్సిపల్ అధికారులు
- గత ఆరు నెలలుగా అక్రమ రెస్టారెంట్ నిర్మాణంపై పోరాటం



**కొత్తగూడెం నవంబర్ 21 (జనస్వరం) :** మున్సిపల్ పరిధిలో సర్వే నెంబర్ 143లో 27వ వార్డులో సెంట్ మేరీ స్కూల్ ఎదురు నేషనల్ హైవే రోడ్డు పక్కన మురుగు కాలువను ఆక్రమించి అక్రమ రెస్టారెంట్ నిర్మాణం చేపడుతున్న అధికారాలు ఉండి ఏమి చేయ లేని నిస్సహాయ స్థితిలో మున్సిపల్ అధికారులు ఉన్నారు.. పూర్తి అయి ప్రారంభోత్సవం దగ్గర ఉండి జరిపించే వరకు సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ అధికారులు..గత 6 నెలలుగా నిర్మాణం మొదలుకొని పలు పత్రికలలో ప్రచురిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు తప్ప వారు చేసే పని ఏమీ లేకుండా ఉన్నది. మున్సిపల్ కమిషనర్ ను అడుగుతే టిపిఓని అడగండి అంటున్నారు టిపిఓని అడుగుతే మున్సిపల్ కమిషనర్‌ని అడగండి అంటున్నారు తప్ప ఎవరు కూడా దీనికి స్పందించే పరిస్థితి కనిపించడం లేదు. అక్రమ నిర్మాణమని తెలిసినా సక్రమంగా అక్రమ నిర్మానుల దారులకు అండగా నిలుస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది లేదని ఎవరైనా అక్రమంగా నిర్మాణం చేపడితే చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు పేదవారికి ఒక న్యాయం డబ్బు ఉన్నవారికి వారికి ఒక న్యాయం అన్న రీతిగా వ్యవహరిస్తున్నారు. ఉండడానికి ఇల్లు లేని నిరుపేదలు చిన్న గుడిసె వేసుకుంటేనే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కూల్చివేసే అధికారులు నేడు కొత్తగూడెం పట్టణంలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నిర్మాణదారులకు సహకరిస్తున్నారు తప్ప వాటిని ఆపే ప్రయత్నం చేయకపోవడం వెనుక ఏదో బలమైన రాజకీయ శక్తి ఉన్నదని అనుకుంటున్న ప్రజలు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తప్పులు చేసే వారిని ప్రోత్సహిస్తూ అక్రమాలకు తెర లేపుతున్నారు.జిల్లా అధికారులైన స్పందించి మురుగు కాలువలను ఆక్రమించి అక్రమంగా రెస్టారెంట్ నిర్మిస్తున్న వాటిని తొలగించి ప్రజల ఆరోగ్యాలని కాపాడవలసిన అవసరం ఉన్నదని పలువురు కోరుచున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయవలసిందిగా కోరుతున్న ప్రజలు. ఇంత జరుగుతున్న మాకు ఏమీ పట్టనట్టు మున్సిపల్ అధికారులు వ్యవహారం ఇస్తున్న తీరు విస్మయం కలిగిస్తుంది ప్రజా పాలన అంటే ఇదేనా అన్న రీతిగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తుండడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న మున్సిపల్ అధికారులపై తగు చర్యలు చేపట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలకు విద్యార్థుల ఎంపిక



**బొంరాస్ పేట, నవంబర్ 21 (జనస్వరం) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌదర్పల్లి, రేగడి మైలారం, బొట్లవానితండా ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురువారం మండల స్థాయిలో చేకుముకి సైన్ సంబరాలు-2024లో భాగంగా మండల స్థాయిలో పరీక్షలు నిర్వహించారు. స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అభ్యాస్, కీర్తనబీ సుహసిణి, సమీనా లక్ష్మీబాయి, పల్లవి జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపిక కావడం జరిగిందని నిర్వాహకులు బకారం మల్లయ్య తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి హరిలాల్ అభినందించి, ప్రశంస పత్రాలు, బుక్స్, పెన్నులు, స్నాక్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, భవాని, విక్రమ్ సింగ్, సుభాష్, నాగరాజు, కాశయ్య, హైమద్, రామకృష్ణ మహేందర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష



**బూర్గంపాడు, నవంబర్ 21 (జనస్వరం) :** గత 19 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2024-2025 జనవరిలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు ఈనెల 24 ఆదివారం ఉదయం 9:30 లకు భద్రాచలం ఆర్.టీ.సి బస్ స్టాండ్ వెనుక సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత డా బి.ఎస్.ఆర్ తెలియజేశారు. మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసారు. నవోదయ మోడల్ పరీక్ష రాసే విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్‌లో నమోదు చేసుకోవాలి. పూర్తి వివరాలకు బ్రిలియంట్ స్కూల్ సారపాక. సెల్ : 9866283566, 7675040619 సంప్రదించగలరు.

## ఆలివ్ బై ఎంబసీతో హిల్టన్ ఒప్పందం



**హైదరాబాద్, నవంబర్ 22 (జనస్వరం) :** ప్రముఖ గ్లోబల్ హాస్పిటాలిటీ కంపెనీ ఆసియా పసిఫిక్ బ్రాండ్ పరిచయం చేస్తూ భారతదేశం అంతటా 150 స్పార్క్ బైహిల్టన్ హెరిటల్‌ను తెరవడానికి ఆలివ్ బై ఎంబసీతో లైసెన్సింగ్ ఒప్పందం చేసుకున్నట్లు ప్రకటించింది. హిల్టన్ బెంగళూరు ఎంబసీ మాన్యతా బిజినెస్ పార్క్, హిల్టన్ గార్డెన్ ఇన్ బెంగళూరు ఎంబసీ మాన్యతా బిజినెస్ పార్క్ యజమానులైన ఎంబసీ గ్రూప్ దీర్ఘకాల భాగస్వామ్యం ఈ ఒప్పందం వచ్చింది. ఈ ఒప్పందం దక్షిణాసియాలో హిల్టన్ ప్రతిష్టాత్మక వృద్ధిని బలపరుస్తుంది. శక్తివంతమైన భారతీయ మార్కెట్‌కు కొత్త ప్రీమియం ఎకానమీ బ్రాండ్ తీసుకువస్తుంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గోవా, కర్ణాటక ఇంకా తమిళనాడుల పై ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని దక్షిణ భారతదేశంలో మొదటి స్పార్క్ బై హిల్టన్ హెరీటల్‌ను విస్తృతంగా ఎరుపాటు చేయాలని నిర్వహించారు. దక్షిణాసియాలో హిల్టన్‌తో దీర్ఘకాల, ఆలివ్ ఎంబసీతో ఒప్పందం మంచి పరిణామమని హిల్టన్- ఆసియా పసిఫిక్ అధ్యక్షుడు అలాన్ వాట్స్ అన్నారు. భారతీయ మార్కెట్లో పెద్ద, చిన్న నగరాల్లో డిమాండ్ ఉంటుందని ఆశిస్తున్నా అని అన్నారు.

## 3 నెలల్లో విశాఖకు టీసీఎస్

### ఏపీలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల సృష్టే లక్ష్యం: లోకేశ్




**అమరావతి, నవంబరు 21 (జనస్వరం) :** వైసీపీ అరాచక పాలనలో నిర్వీర్యమైన రాష్ట్ర ఐటీ రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తామని మంత్రి నారాలోకేశ్ స్పష్టం చేశారు. మూడు నెలల్లోనే విశాఖకు ప్రతిష్ఠాత్మక టీసీఎస్ కంపెనీ తీసుకొస్తామని, అదానీ డేటా సెంటర్ కూడా వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఐటీ ఆధారిత ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీలో సభ్యులు విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ, గంటా శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం చెప్పారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా మార్చే సంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వం 2014-19లో ప్రోత్సాహకాలు కల్పిస్తే.. ఐదేళ్ల కిందట అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పెద్దలు వాటాలు ఇవ్వబోమన్న ఐటీ పరిశ్రమల్ని ఖాళీ చేయించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ పాలసీని కొనసాగించి ఉంటే విశాఖపట్నం ప్రపంచ డేటా సెంటర్‌కు కేంద్రం అయ్యేదన్నారు.

## కార్యదర్శి వర్గంలో కార్యదర్శితో పాటు మరో ఆరుగురికి చోటు

- 23 మందితో నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- పలు తీర్మానాలను ఆమోదించిన 8వ సీపీఐఎం మహాసభ



**భద్రాచలం, నవంబర్ 21 (జనస్వరం) :** పోరాటాల గడ్డ భద్రాచలం పట్టణ ఉద్యమ రథసారథిగా గడ్డం స్వామి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గుప్త ఫంక్షన్ హాల్‌లో సీతారాం ఏచూరి నగర్ కుంజ కృష్ణకుమారి ప్రోగ్రాంలో జరిగిన సిపిఐఎం భద్రాచలం పట్టణ ఎనిమిదవ మహాసభలో 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామిని మహాసభలో 300 మంది ప్రతినిధుల సమక్షంలో గడ్డం స్వామి తిరిగి రెండోసారి పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఏడుగురితో నూతన కార్యదర్శి వర్గం ఎన్నిక**

మహాసభలో ముఖ్యకట్టమైన కమిటీ ఎన్నిక ప్రక్రియలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మరో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సమక్షంలో భద్రాచలం పట్టణ సిపిఐఎం నూతన కార్యదర్శి వర్గం కార్యదర్శి గడ్డం స్వామితో కలుపుకొని ఏడుగురుతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి వర్గంలో ఎంబీ నర్సారెడ్డి సున్నం గంగ బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి లో నూతన కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

**తీర్మానాలకు ఆమోదం పలికిన 8వ మహాసభ**

మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సాధించిన విజయాలతో పాటు ఎదుర్కొన్న బూడిదలుకులను సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. అందులో ప్రధానంగా పట్టానని ముంపునుండి కాపాడేందుకు కరకట్ట పున నిర్మాణం చేపట్టాలని కోరుతూ మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. అదేవిధంగా భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని మహాసభ తీర్మానించింది. రామాలయ అభివృద్ధిలో నిర్వాసితులు అవుతున్న వ్యాపారులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించి నష్టపరిహారం అందించాలని మహాసభ ప్రతినిధుల బృందం తీర్మానానికి ఆమోదం పలికారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధిని కేటాయించాలని ఈ మహాసభ తీర్మానించింది. వీటితోపాటు ప్రధానంగా భద్రాచలాని ఒకే పంచాయతీగా ఉంచి వెంటనే ఎన్నికలు జరపాలని సిపిఐ ఎనిమిదో మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మహాసభలో ఆమోదం పలికిన తీర్మానాల అమలు కోసం పార్టీ నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహించాలని మహాసభకు హాజరైన ప్రధాన నాయకత్వం కమిటీకి స్పష్టం చేసింది. ఎనిమిదో మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మహాసభలో ఆమోదం పలికిన తీర్మానాల అమలు కోసం పార్టీ నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహించాలని మహాసభకు హాజరైన ప్రధాన నాయకత్వం కమిటీకి స్పష్టం చేసింది.

## ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా, పిఆర్‌ఓగా బరిగెల భూపేష్

### అభినందించిన జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి




**పాల్వంచ, నవంబర్ 21 (జనస్వరం) :** జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా, పిఆర్‌ఓ (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్) గా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్ ఎన్నికయ్యారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి ప్రస్తుత చైర్మన్‌గా నియమితులైన కె మహీధర్ అధ్యక్షత జరిగిన ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లాలోగల సుమారు 30 స్పోర్ట్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం పరంధామ రెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు, రాసపల్లి రాజేంద్రప్రసాద్ జిల్లా సెక్రటరీ, జిల్లా కోశాధికారి పి. కశీహుస్సైన్, వైస్ ప్రెసిడెంట్స్‌లు వై.వెంకటేశ్వర్లు, బిఎం.ప్రేమ్ కుమార్, మొగిలి, నాగేంద్ర త్రివేది, జీవి రామిరెడ్డి, మట్టపర్తి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇళ్ల ఆదినారాయణ, ఇంద్రాల శ్రీధర్, ఇమామ్, గమలాపురం సత్యనారాయణ, వి మల్లేష్, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధుతపస్విని, బార్ కౌన్సిల్ సభ్యులు, అడ్వకేట్ అనుదీప్ అబ్సర్వర్లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గుమ్మడి సాగర్, నాగేందర్, వెంకట ప్రసాద్, డివైఎస్ఓ సిబ్బంది తిరుమలరావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్, ఇసుక మాఫియాపై 'పిడి'కిలి

**భూ ఆక్రమణల సవరణ బిల్లులో కఠిన నిబంధనలు**

**కబ్జాలకు ప్రయత్నిస్తే 14 ఏళ్లు జైలే!**

**జ్యుడీషియల్ ప్రివ్యూ రద్దు సహా పలు బిల్లులకు ఓకే**

**చట్టసభల్లో బీసీలకు 33% కోటా తీర్మానం**

**భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి పేరు**

**అమరావతి, నవంబరు 21 (జనస్వరం) :** రాష్ట్ర అసెంబ్లీ గురువారం పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా పోస్టులు పెడుతున్నవారి భరతం పట్టడంతోపాటు రేషన్ బియ్యం స్మగ్లింగ్, ఇసుక మాఫియాలను ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్టు పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ బిల్లు, భూ దురాక్రమణల (నిషేధిత) సవరణ బిల్లుతో పాటు మరో 5 బిల్లులను ఆమోదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు తరపున హెూంమంత్రి వంగలపూడి అనిత పీడీ యాక్టు సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ (నిషేధిత) సవరణ బిల్లు-2024ను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సభ ముందుంచారు. పట్టణాలు/నగరాల్లో గత ప్రభుత్వం విధించిన చెత్త పన్నును తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం (రెండో సవరణ) బిల్లు-2024ను రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. ఏపీ వస్తు సేవల పన్ను సవరణ బిల్లు-2024, ఏపీ విలువ ఆధారిత పన్ను సవరణ బిల్లు-2024లను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఆంధ్రప్రదేశ్ ధార్మిక హిందూ మత సంస్థలు, ఎండోమెంట్స్ సవరణ బిల్లు -2024ను దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాలు, పారదర్శకంగా ముందస్తు న్యాయ సమీక్ష (జ్యుడీషియల్ ప్రివ్యూ) రద్దు బిల్లు-2024ను రాష్ట్ర మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రవేశపెట్టారు. అనంతరం ఆయా బిల్లులు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు.

5 నెలల్లోనే క్రైం రేటు తగ్గింది: హెూంమంత్రి అనిత

టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఐదు నెలల కాలంలో రాష్ట్రంలో నేరాల రేటు 18 శాతం తగ్గిందని హెూం మంత్రి అనిత తెలిపారు. నేరగాళ్ల వెన్నులో వణుకు పుట్టే విధంగా పీడీ యాక్టులో సవరణలు చేశామన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు బందిపోట్ల మాదిరిగా పేదలను బెదిరించి వారి భూములను కబ్జా చేసేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. వీటిపై 79,907 ఫిర్యాదులు రాగా.. వాటిలో 8,970 భూ ఆక్రమణలకు సంబంధించినవేనని తెలిపారు. భూ ఆక్రమణలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి 10 నుంచి 14 ఏళ్లు జైలు శిక్ష విధించేలా చట్టంలో సవరణలు ప్రతిపాదించామన్నారు. ఇక, లోన్ యాప్‌లో రుణం తీసుకుంటే వారికి చావే శరణ్యమని హెూంమంత్రి అనిత అన్నారు. రాష్ట్రంలో ప్రజల్ని మానసికంగా ఏడిపిస్తూ చావులకు కారణం అవుతున్న 199 మందిని ఇటీవలి కాలంలో అరెస్టు చేసినట్లు తెలిపారు.

బీసీలకు 33% రిజర్వేషన్ కోసం పోరు: బాబు


చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తూ బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనిపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు సాధించేవరకు టీడీపీ పోరాడుతుందని చెప్పారు.

## తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పెన్నులు పంపిణీ



**దుద్యాల్, నవంబర్ 21 (జనస్వరం) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు గురువారం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : ఎంఈఓ



**బొంరాస్‌పేట, నవంబర్ 21 (జనస్వరం) :** మండల పరిధిలోని బురాన్ పూర్, మదనపల్లి తండా ప్రభుత్వ పాఠశాలలను గురువారం మండల విద్యాధికారి హరిలాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రధా నోపాధ్యాయులు సెలవు పెట్టాలనుకుంటే ఒక రోజు ముందుగా ఎంఈఓ కార్యాలయంలో ఆర్డ్ కాపీ అందజేయాల్సి ఉంటుందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఇద్దరు ఉంటే ఓకే రోజు ఇద్దరికీ సెల వులు ఇవ్వరాదని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మదనపల్లి తండా పాఠశాలలో వంటగది మరుగుదొడ్లకు ఇబ్బందికరంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లగా పై అధికారులకు సమాచారం అందజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఈఓ అన్నారు.

## న్యాయ విద్యార్థిపై జరిగిన సామూహిక అత్యాచారం తగదు



**నంద్యాల, నవంబర్ 21 (జనస్వరం) :** లా విద్యార్థిపై విశాఖపట్నంలో నలుగురు కామాంధులు పైచచ్చికత్వనికి బలైంది. రాష్ట్రంలో విపరీతంగా అరాచకలు అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండి రఫీ పేర్కొన్నారు. గురువారం ర్యాలీ ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పసి పిల్లలు నుండి పండు ముసలి వరకు వదలకుండా ఎదో ఒక చోట మానవత విలువ కోల్పోయి దారుణలకు వడికడుతున్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చెప్పుటాలని డిమాండ్ చేశారు. నిర్భయ, దిశ, లాంటి చట్టాలను పటిష్టం చేయాలని, సమాజంలో సినిమా ప్రభావం ఎక్కువ ఉంటుందని, అసభ్యకరమైన సన్నివేశాలు నీలి చిత్రాలు సోషల్ మీడియా నియంత్రణ లేకపోవడం విపరీతంగా మద్యం, మత్తు పదార్థాలను యాదే చ్ఛగా విక్రయించడం వీటివల్ల మనిషి విచక్షణ కోల్పోయి ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విశాఖపట్నంలో లా విద్యార్థిపై జరిగిన ఘటనలో నిందితులకు కఠినమైన శిక్ష అమలు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## చింతమనేని ఆధ్వర్యంలో ఎంపీటీసీ రాంబాబు జన్మదిన వేడుకలు



**దెందులూరు, నవంబర్ 21 (జనస్వరం) :** టీడీపీ సీనియర్ నేత, జోగన్నపాలెం గ్రామ ఎంపీటీసీ బలుసు రాంబాబు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కేక్ కట్ చేసి రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జోగన్నపాలెం ఎంపీటీసీ బలుసు రాంబాబుకు ఏలూరు జిల్లా టీడీపీ నాయకులు, డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు, జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబుతోపాటు పలువురు పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు జోగన్న పాలెం గ్రామ ఎంపీటీసీ బలుసు రాంబాబుకు జన్మదినం సందర్భంగా బొకేటను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


## కిర్లంపూడి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**కిర్లంపూడి, నవంబర్ 21 (జనస్వరం) :** జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఉన్న కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజుతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను, భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించి కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్‌కు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయాన్ని రికార్డులలో జాగ్రత్తగా నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిని మర్యాదపూర్వకంగా చూసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్ల ప్రమాదాల నివారణకై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, డ్రంక్ అండ్ డ్రైవ్లో కానీ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి గాని పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయులకు స్ఫూర్తినిచ్చేలా ఆదర్శంగా నిలిచిన పవని భాను చంద్రమూర్తి

**భాను మాస్టర్ అంకిత భావానికి నిదర్శనమే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు**



**వేటపాలెం, నవంబర్ 21 (జనస్వరం) :** ఉపాధ్యాయులకు స్ఫూర్తి నిచ్చేలా, ఆదర్శంగా నిలిచిన పవని భాను చంద్ర మూర్తి (భాను మాస్టర్) అంకిత భావమే, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చేతుల మీదుగా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించే స్థాయికి తీసుకువెళ్లిందని, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ గుమ్మా శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్‌లు అన్నారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం, కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో, జరిగిన పాఠశాల సముదాయపు సమావేశంలో, 2024 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పవని భాను చంద్ర మూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి, పవని భాను చంద్రమూర్తి చేస్తున్న కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ గుమ్మా శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, మీర్జాన్, దేపూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్‌గా రామకృష్ణ



**పర్చూరు, నవంబర్ 21 (జనస్వరం) :** టీడీపీ పర్చూరు నియోజకవర్గ సభ్యత్వ నమోదు కో- ఆర్డినే టర్‌గా, తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన, టీడీపీ నాయకులు గోరంట్ల రామకృష్ణను, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియమించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, ఆరు మండలాల్లో సభ్యత్వ నమోదును వేగవంతం చేసేందుకు పార్టీ నాయకులను సమన్వయం చేసేలా రామకృష్ణ పని చేయనున్నారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. మండల నాయకులు, ఆయా మండలాల్లో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని సూచించారు.

# అధిష్టాన నిర్ణయాన్ని దిక్కరించడం సరికాదు

**జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు**



**చింతపల్లి, నవంబర్ 21 (జనస్వరం) :** జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించడం పార్టీలో ఉన్న నాయకులకు సరికాదని, పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను పాటించాల్సిన బాధ్యత ప్రతి జనసేన నాయకులు, కార్యకర్తలపై ఉందని జనసేన మండలాధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిష్టానం కల్పించిన అవకాశాన్ని దుర్వినియోగపరుస్తూ నాయకులు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం సరికాదన్నారు. కొన్ని రోజులుగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ వంపూరు గంగులయ్య పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ ఏ స్థానం కల్పించినా అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటానని గడిచిన పదేళ్లుగా మాట్లాడిన ఆయన నేడు అధికారికంగా కల్పించిన పదవిని అంగీకరించగపోగా, పార్టీకి వ్యతిరేకంగా పత్రిక సమావేశంలో మాట్లాడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గిరిజనుల అభ్యున్నతికి అధిష్టానం పార్టీ తరపున పదవిని కల్పిస్తే దానిని తిరస్కరించడం సరికాదని అన్నారు. గిరిజన సహకార సంస్థ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తే దానిని తిరస్కరించడం సరికాదని, దీన్నిబట్టి ఆయన గిరిజనుల అభ్యున్నతి, జనసేన పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అర్థమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీని విస్తృత స్థాయిలో బలోపేతం చేసానని చెప్పుకునే మీరు స్థానిక ఎన్నికల్లో పార్టీ తరుపున ఎంతమందిని పోటీలో నిలబెట్టారో, 2019 ఎన్నికల్లో తమరికి అరకు పార్లమెంట్ తరుపున పోటీ చేసే అవకాశం కల్పించినప్పటికి 2024 ఎన్నికల్లో కూటమిలో భాగంగా ఆ అవకాశం తమరికి లభించలేదనే విషయం తమరికి తెలియదా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో తమరికి పోటీ చేసే అవకాశం కల్పించలేదనే అక్కసుతో మీరు చెప్పినట్లుగా మీ సొంత నిధులతో నిర్మించుకున్న పార్టీ కార్యాలయంలో "టిడిపి, బిజెపి" కి ఓటు వేయకండని తమ అనుచరులతో మాట్లాడించిన విషయం వాస్తవం కాదా అని సదరు నాయకుడిని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలన్నీ పార్టీ పరిగణలోకి తీసుకుంటుందనే విషయాన్ని తమరు గుర్తించాలన్నారు. పార్టీ ముందు, నాయకులు తరువాత అనే సిద్ధాంతాన్ని పాటించాలని కాబట్టి పార్టీని, పార్టీ ఆదేశాలను గౌరవించాల్సిందేనని హితవు పలికారు. జనసేన పార్టీ అదినేత ఆలోచన విధానాలు, సిద్ధాంతాలు మీకు ఇబ్బందిగా ఉంటే పార్టీకి రాజీనామా చేయాలని సూచించారు. జనసేన పార్టీలో మొదటి నుంచి కష్టపడిన జన సైనికులు ఉండగా! వాళ్ళని కాదని మిమ్మల్ని అధినేత గుర్తించడం గొప్ప విషయంగా భావించాలని, మీరు స్థాయి కోసం మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు వినయ్, నాగు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## భాను మాస్టర్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**హెచ్‌ఎం ఆలూరి వెంకటేశ్వరరావు**



**చీరాల, నవంబర్ 21 (జనస్వరం) :** ఉపాధ్యాయులు భాను మాస్టర్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలని, హెచ్‌ఎం ఆలూరి వెంకటేశ్వరరావు అన్నారు. చీరాల ఎన్ఆర్ అండ్ పిఎం పురపాలక ఉన్నత పాఠశాలలో, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో 2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పవని భాను చంద్రమూర్తి (భాను మాస్టర్)ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందటమే కాకుండా ఆ పురస్కారాన్ని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల చేతుల మీదుగా, భాను మాస్టర్ తీసుకోవడం, మరింత గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పవని భాను చంద్ర మూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆలూరి వెంకటేశ్వరరావుతో పాటు, ఉపాధ్యాయులు ఏయూఎల్ పార్వతి, జీ రమేష్, వెంకటేశ్వ రరెడ్డి, జగన్నాధాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జోన్‌ను ప్రగతి పథంలో నడిపిస్తా

**నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి**





**నెల్లూరు, నవంబర్ 21 (జనస్వరం) :** గురువారం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్‌గా సన్నపరెడ్డి సురేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఆదనపు బస్సు సౌకర్యాలను కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో బస్సు చార్జీలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ సంస్థ 7వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జోన్‌లో ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాబోయే రోజుల్లో నెల్లూరు జోన్‌ను ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. నెల్లూరు జోన్‌లో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ ప్రస్తుతం లాభాల బాటలో ఉందని, ఈ సందర్భంగా ఆయన అధికారులను అభినందించారు. నెల్లూరు జోన్ నుండి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్‌కు అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ ను అభివృద్ధి పథంలో నడిపించి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 4 సూపర్ లగ్జరీ బస్సులను ఒక ఎక్స్ ప్రెస్ బస్ ను రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ప్రారంభించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వంశీ రెడ్డి, సన్నపరెడ్డి దయాకర్ రెడ్డి, ఉండపల్లి భరత్ కుమార్ యాదవ్, కర్నాటి ఆంజనేయ రెడ్డి, నాగరాజారెడ్డి హిందూపూర్ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున యాదవ్ వాకాటి నారాయణ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, గంగినేని కృష్ణయ్య, రాజేశ్వరమ్మ, గోలి మధుసూదన్ రెడ్డి, నెల్లూరు జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ మురళి బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మేదర కాలనీ వాసుకి టీడీపీ నివాళులు



**నల్లమాడ, నవంబర్ 21 (జనస్వరం) :** మేదరి కాలనీ వాసి మృతుడు కనికరం శంకర్ (53), జీవనోపాధి కోసం హైదరాబాదులోని బోరుబండ సైడ్ త్రీ గుజిరి వ్యాపారం నిర్వహి ంచేవాడు అనారోగ్యంతో 20వ తారీకు రాత్రి 10 గంటలకు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల టీడీపీ నాయకులు ఆయన భౌతి కకాయానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ రెడ్డి, అరవింద్ బాబు, ఎం శంకర్, బాల అంజనమ్మ, పి కిష్టప్ప, ఎం రవికుమార్, మహేంద్ర నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పనివేళల మార్పు చేయవద్దు

**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



**నెల్లూరు, నవంబర్ 21 (జనస్వరం) :** ఉన్నత పాఠశాలల పనివేళలను మార్చాలనే ఆలోచన ఉపసం హరించుకోవాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ గురువారం శాసన మండలి సమావేశంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ ఉన్నత పాఠశాలల పనివేళలను ప్రస్తుతం నిర్వహిస్తున్న 9 నుండి సాయంత్రం 4కు బదులు గా కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే 09-00 నుండి 05-00 వరకు పెంచుతూ నిర్ణయించి, అమ లుకు ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. పాఠశాలల పని వేళలు ఇలా మార్చాలంటే విద్యార్థుల మానసిక స్థితి, అలానే సాయంత్రం 5 గంటల పైన సరైన రవాణా సౌకర్యం గురించి, బాలికలకు భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం గురించి, మహిళా ఉపాధ్యాయుల సమస్యల గురించి, ప్రధానం గా విద్యార్థి తరగతి గదిలో ఎంత సమయం శ్రద్ధగా అభ్యసన జరిపే అవకాశం ఉందన్న అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. దీనిపై విద్యావేత్తలు, మానసికవేత్తలు, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలతో పాటు వివిధ రాష్ట్రాలలో అమలౌతున్న పని గంటలను పరిశీలించిన తరువాత మనం తీసుకున్న నిర్ణయం అంటే పాఠశాలల పనివేళలు 9 నుంచి 5 అన్నది గ్రౌండ్ లెవెల్ లో చాలా సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలు అవుతున్న పాఠశాలల పని వేళలను మార్చకుండా యథాతథంగా 9 నుంచి 4గా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పది రోజులలోపు పనివేళల మార్పు ఉత్తర్వులను ఉపసంహరించుకునేందుకు సిద్దపడుతున్న ప్రభుత్వం.. దీనికంటే ముందుగా మేనిఫెస్టోలో తెలియచేసిన ప్రకారం ప్రభుత్వం నుంచి కనీసం 25 శాతం ఐఆర్‌ను, పిఎఫ్, అపిగిలి, సరెండర్ లీవు బకాయిలను, డిఎ అర్రియర్స్, పిఆర్‌సి అర్రియర్స్‌లను వెంటనే విడుదల చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## 22, 23న పుట్టపర్తికి గవర్నర్ రాక


**జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**



**పుట్టపర్తి, నవంబర్ 21 (జనస్వరం) :** ఈ నెల 22, 23న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గురువారం తెలిపారు. రాష్ట్ర గవర్నర్ ఈనెల 22న విజయవాడలోని గన్నవరం విమానాశ్రయం నుండి ఉదయం 11 గంటలకు బయలుదేరి బెంగళూరు విమానాశ్రయానికి మధ్యాహ్న సమయానికి బెంగళూరుకు చేరుకుంటారు. రాత్రి 8 గంటలకు బెంగళూరు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 10 గంటలకు చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీ అతిథి గృహంలో విశ్రాంతి తీసుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 11 గంటలకు పుట్టపర్తిలోని సాయి శ్రీనివాస అతిధి గృహానికి చేరుకుంటారు. ఆరోజు రాత్రి అతిథ గృహం నందు బస చేస్తారు. 23వ తేదీ ఉదయం 9 గంటలకు సాయి కుల్వంత్ హాలులో శ్రీ భగవాన్ సత్య సాయి బాబా సమాధిని సందర్శించుకుంటారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు శ్రీ భగవాన్ సత్య సాయి బాబా జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఉదయం 11.05 నిమిషాల నుండి నుండి ఉదయం 11.20 నిమిషాల వరకు శ్రీ సాయి శ్రీనివాస అతిథి గృహం నందు విశ్రాంతి తీసుకొని పుట్టపర్తి నుండి రోడ్డు మార్గం బయలుదేరి మధ్యాహ్నం 12.20 నిమిషాలకు రక్షక అకాడమీ అతిథి గృహం నందు విశ్రాంతి తీసుకొని, 12.35 నిమిషాలకు రోడ్డు మార్గం ద్వారా బెంగళూరు బయలు దేరుతారని తెలిపారు.

## డ్రోన్స్ కెమెరాలతో నేరాలకు చెక్..

- **నిశిత ప్రాంతాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా**
- **ఈవ్ టీజింగ్స్, చైన్ స్నాచింగ్స్, గ్యాంబ్లింగ్ వంటివి అరికట్టేందుకు ఇకపై డ్రోన్స్ వినియోగిస్తామన్న జిల్లా ఎస్పీ**



**పుట్టపర్తి, నవంబర్ 21 (జనస్వరం) :** జిల్లాలో నేరాలను నియంత్రించుటలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్న్లు వినియోగిస్తున్నామని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులకు డ్రోన్స్ ను ఎలా ఉపయోగించాలన్న వాటిపై నిపుణులు తెలియజేశారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ వి.రత్న, డిఎస్పీలు, సిఐలతో కలిసి డ్రోన్స్ ఎలా ఆపరేటింగ్ చేయాలన్న వాటిని నిశిక్షతంగా పరిశీలించారు. జిల్లాలో నేరాలను నియంత్రించుటకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు,రద్దీ ప్రాంతాలు, కోడి పందాలు, పేకాటలు నిర్వహించేందుకు ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి,నిఘా ఏర్పాటు చేసున్నామన్నారు. ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, మహిళలపై దాడులను నియంత్రించేందుకు సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగించి నేరాలను కట్టడి చేస్తామన్నారు. త్వరలోనే డ్రమ్స్ ఎలా వినియోగించాలన్న వాటిపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్, వెంకటేశ్వర్లు శ్రీనివాసులు, ఏఆర్ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఐ లువలి, మహేష్, సిఐలు, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాలను "సంకల్పం"తో నియంత్రిద్దాం

**విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి పిలుపు**




**పాయకరావుపేట, నవంబరు 21 (జనస్వరం) :** మాదకద్రవ్యాలు వినియోగం వలన మానసిక, శారీరక రుగ్మతలు ఏర్పడే ప్రమాదం ఉందని విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి అన్నారు. ప్రజల జీవితాలను నాశనం చేస్తోన్న మాదకద్రవ్యాలను "సంకల్పం" పేరుతో పూర్తిగా నియంత్రిద్దామని యువతకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "సంకల్పం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఐజి గోపినాథ్ జెట్టి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా, ఈ దురలవాట్లు నుంచి వీరిని దూరం చేసి, వారిలో చైతన్యం నింపేందుకు విశాఖ రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో "సంకల్పం" పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు రూపొందించిన ప్రణాళికలో భాగంగా పోలీసుశాఖ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతీరోజూ చర్యలు చేపడుతుందన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు అరెస్టుల కంటే అవగాహన కల్పించేందుకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాల వినియోగం అన్నది ఒకరి సమస్య కాదని, ఈ సమస్య ప్రతీ ఒక్కరిదని, వాటిని నియంత్రించే బాధ్యత ప్రతీ పౌరునిపై ఉందన్నారు. మారుతున్న కాలంతో పాటు ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ క్రైం, సోషల్ మీడియా నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని, వీటిని నియంత్రించేందుకు పోలీసుశాఖ కూడా కొన్ని నైపుణ్యాలను మెరుగుపర్చుకోవలసిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాల్లో వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఆయా సందేశాలను ఇతరులకు పంపడం నేరమన్నారు. అంతేకాకుండా డిజిటర్ అరెస్టు, డిజిటల్ కోర్టు, ట్రాయ్, పార్సిల్స్, ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చే ఫోను కాల్స్ ను నమ్మవద్దని, అటువంటి కాల్స్‌కు ఎవ్వరూ స్పందించవద్దన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు ఆ నంబర్లను నోట్ చేసుకొని, 1930 కు లేదా సైబర్ క్రైం పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ తరహా నేరాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధానమన్నారు. మీకు తెలిసిన విషయాలను క్షేత్ర స్థాయిలో మీ బంధువులు, స్నేహితులకు అవగాహన కల్పించి, డ్రగ్స్ కు అలవాటు పడకుండా, సైబరు మోసాలకు గురికాకుండా చూడాలని మెడికల్ విద్యార్థులను కోరారు. మీకు తెలిసిన విషయాలను క్షేత్ర స్థాయిలో మీ బంధువులు, స్నేహితులకు అవగాహన కల్పించి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా చూడాలని విద్యార్థులను కోరారు. ఈ సంధర్భంగా "బి స్మార్ట్ – డోంట్ స్టార్ట్" అంటూ విద్యార్థులకు డిఐజి గోపీనాథ్ జెట్టి పిలుపునిచ్చారు. డ్రగ్స్ గురించిన సమాచారాన్ని 9392918196 నంబరుకు ఫోన్, వాట్సాఫ్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల ప్రభావం ఏవిధంగా ఉంటుంది, మానవ జీవితాలను ఏవిధంగా నాశనం చేస్తాయన్న విషయాలు విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువతకు వారి చెడు అలవాట్లుకు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి దురదృష్టవసాత్తు నేరస్థులుగా మారుతున్నారన్నారు. గంజాయి కేసుల్లో నిందితులుగా పట్టుబడిన వారికి 20 సంవత్సరాలు వరకు జైలు శిక్షను న్యాయస్థానాలు విధిస్తున్నాయంటే గంజాయి అక్రమ రవాణా, వినియోగం, విక్రయాలు ఎంతటి తీవ్రమైన నేరమోనన్న విషయాన్ని యువత గుర్తించాలన్నారు. కాబట్టి విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విజయ ప్రకాష్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల ప్రభావానికి గురవుతూ తమ జీవితాలను, భవిష్యత్తును ఏవిధంగా నాశనం చేసుకుంటున్నారన్న విషయాన్ని జిల్లా పోలీసు శాఖ చక్కగా వివరించిందన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రం, దేశంగా మార్చేందుకు అందరూ సంఘటితమై మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించి, అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను తెలియపరుస్తూ జిల్లా పోలీసు శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషను, ప్రదర్శించిన వీడియోలు విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసాయి. మాదక ద్రవ్యాలను నియంత్రించుటలో భాగంగా విద్యార్థులు, టీచర్లు మాదక ద్రవ్యాలపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్‌ను విద్యార్థులకు అందజేసారు. అనంతరం డిఐజి గోపీనాద్ జట్టిప పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యా సంస్థ డ్రగ్స్ పట్ల అవగాహన కలిగిన ధృవపరుస్తూ సర్టిఫికేటును విద్యా సంస్థ కరస్పాండెంట్ విజయ ప్రకాష్ కు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ జి. అప్పన్న, ఎస్సై జె.పురుషోత్తం, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు సరైన సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు

**రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ లక్ష్మణ కుటాల**



**కదిరి, నవంబర్ 21 (జనస్వరం) :** పట్టణంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ప్రహ్లాద సమేతంగా వెలసిన క్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం శ్రీ వారి దర్శనం కోసం నిత్యం కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వంటి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఈ ఆలయానికి విచ్చేస్తూ ఉంటారు. అటువంటి పుణ్యక్షేత్రంలో భక్తులకు సరైన వసతులు కల్పించడంలో ఆలయ అధికారుల నిర్లక్ష్యం కనపడుతోంది. ఖాద్రీ పురాణం ప్రకారం శ్రీ వారిని ప్రహ్లాద సమేతంగా దర్శనం చేసుకుంటేనే మోక్షం లభిస్తుందని పురాణాల్లో స్పష్టంగా ఉంది. కానీ ఆలయ అధికారులు మాత్రం కరోనా ఆంక్షలు ఉన్నప్పుడు కొనసాగిస్తున్న పద్ధతులనే నేటికీ కొనసాగించడం భక్తులకు ఆవేదన కలిగిస్తోంది. శ్రీ వారి దర్శనం కోసం వచ్చే భక్తులు ప్రహ్లాదుల వారు కనిపించడం లేదని ఎన్నిసార్లు చెప్పినా ఆలయ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గమనార్హం. ఇప్పటికైనా ఆలయ అధికారులు శ్రీవారిని ప్రహ్లాద సమేతంగా దర్శించుకోవడానికి భక్తులకు అవకాశం కల్పించాలని, గోసంరక్షణ పేరుతో భక్తుల వద్ద సేకరిస్తున్న విరాళాలకు తగ్గట్టుగా కదిరి పట్టణానికి 2 లేదా 3 కిలోమీటర్ల పరిధిలో గోశాలను ఏర్పాటు చేసి గోవులను గోశాలకు తరలించాలని, శ్రీ వారి తీర్థాలలో అతిపరమ పవిత్రమైన భృగుతీర్థం (కోనేరు) అభివృద్ధి పనులు పూర్తి చెయ్యాలని, భక్తులకు ఇబ్బంది కలగకుండా సరైనా పార్కింగ్ సదుపాయాన్ని కల్పించాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ మరియు హిందూ ధార్మిక సంస్థల ద్వారా ఆలయ కార్యనిర్వహణ అధికారికి, అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, సోమ శేఖర్, ప్రశాంత్ రాయల్, గణేష్ నాయక్, విహెచ్‌పి జిల్లా కో ఆర్డినేటర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయ్ కుమార్

**శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నేత టోనీ బాబు**



**నెల్లూరు, నవంబర్ 21 (జనస్వరం) :** రాష్ట్ర మాల కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన నేత టోనీ బాబు ఆయనకు పూల బొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్ర రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘ అధ్యక్షులు టోనీ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ నుండి మాల కో–ఆపరేటివ్ ఫైనాన్స్ చైర్మన్‌గా అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఎంతో బాధ్యతగా అప్పగించిన పదవీ బాధ్యతలను నెరవేరుస్తూ, రాష్ట్రంలోని మాలల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన గౌరవాన్ని కాపాడుకోవాలని, ఆయనకి రుణపడి ఉండాలని సూచిం చారు. 26 జిల్లాలో ఉన్న మాల ప్రజలను జనసేన పార్టీకి దగ్గర చేయాలని కోరారు.

## జీసీసీ డైరెక్టర్ పదవి కేటాయింపుపై సీలేరు జనసేన నాయకులు అసంతృప్తి



**సీలేరు, నవంబర్ 21 (జనస్వరం) :** అల్లూరి జిల్లా జనసేన అరకు పార్లమెంటు పాడేరు అసెంబ్లీ ఇన్చార్జి డాక్టర్ వంపురి గంగులయ్యకు జీసీసీ డైరెక్టర్ పదవి ఇవ్వడం సరి కాదని కూటమి ప్రభుత్వం పునరాలోచించి సముచితమైన పదవి కల్పించాలని సీలేరు జనసేన నాయకులు కోరారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి జనసేన పార్టీకి అంకితభావంతో అల్లూరి జిల్లాలో పార్టీ కోసం పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం నిరంతరం శ్రమిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను దాటకుండా పార్టీ బలో పేతం కోసం పార్లమెంటు పరిధి నియోజవర్గాలలో జనసేన కార్యకర్తలను యువతను ముందుండి నడిపించి పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నజనసేన పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ వంపూరి గంగులయ్యకి ఈ కూటమి ప్రభుత్వంలో గౌరవప్రదంగా ఒక సముచితమైన పదవిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధినేత పవన్ కళ్యాణ్ పునరాలోచినచేసి ప్రభుత్వంలో గౌరవప్రదంగా ఒక సముచితమైన పదవి ఇచ్చి ఏజెన్సీ ప్రాంతంలో జనసేన పార్టీకి బలోపేతానికి అలాగే గంగులయ్యని జనసేన పార్టీని నమ్ము కున్న నాయకులకు కార్యకర్తలకు మంచి భరోసా ఇవ్వాలని సీలేరు జనసేన నాయకులు జాగరపు బాలకృష్ణ(బాలు) వనుముల రాము కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**



**ప్రతిపాడు, నవంబర్ 21 (జనస్వరం) :** నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని సీఎం చంద్ర బాబును నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కోరారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరించాలని కోరారు, నియోజకవర్గంలో గత వైపీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, నియో జకవర్గంలో ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పనులు, దెబ్బతిన్న రహదా రులు పూర్తి చేయటానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు..

# 23న కార్తీక మహా రుద్రాభిషేకం





**నెల్లూరు, నవంబర్ 21 (జనస్వరం) :** సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ త్యాగ రాజ కళ్యాణ మండపంలో ఈశ్వరునికి కార్తిక మాస మహా రుద్రాభిషేకం జరుగుతుందని సింహపురి ధార్మిక సంస్థ వ్యవస్థాపకులు ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ త్యాగరాజ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమం కుర్తాళ సిద్దేశ్వరి పీఠ ఆస్థాన పండితులు మాచవోలు రమేష్ శర్మ రుత్విక్వాన మహాభిషేకం అనంతరం పుష్పాభిషేకం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదు అడుగుల శివలింగాన్ని ప్రతిష్టించి భక్తులందరి చేత వారి వారి గోత్రనామాలు చెప్పించి ఈశ్వరుని స్వయంగా అభిషేకించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో 12 గంటల వరకు భక్తులకు గోత్రనామాలతో సంకల్పాలు చెప్పించి భక్తులు అభిషేకం చేసిన అనంతరం పెద్ద శివలింగానికి 11 రకాల ద్రవ్యాలతో మహాభిషేకం, నయనానందకరంగా పుష్పాభిషేకం జరుగుతాయని తెలిపారు. శ్రీశైల మహా క్షేత్రం నుంచి లడ్డు ప్రసాదాన్ని తెప్పించి అభిషేక తీర్థ ప్రసాదాలతో పాటు శ్రీశైల క్షేత్ర ప్రసాదాన్ని వితరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టమట్టితో చేసిన 365 చిన్న శివలింగాలకు మహా లింగార్చన కూడా జరిపిస్తున్నామని, 365 శివలింగాలకు అర్చన చేసిన దానివల్ల సంవత్సరం పాటు అభిషేకం చేసిన ఫలితం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాన్యులు నగర ప్రముఖులు పాల్గొని భవానీశంకర్ల ఆశీస్సులు పొందుతారని, కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ తమ గోత్రనామాలతో సంకల్పాలు చెప్పించుకుని స్వయంగా ఈశ్వరుణ్ణి అభిషేకించి తీర్థ ప్రసాదాలు తీసుకుని ఈశ్వరానుగ్రహం పొందవలసిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో కెవియస్ చంద్రశేఖర్, పసుపులేటి మల్లిఖార్జున, సుభాన్ బాషా, టివి శేషయ్య నాయుడు, వేమిరెడ్డి శ్రీహరి రెడ్డి, దేవళ్ళ రామచంద్ర రెడ్డి, జలదంకి రమేష్, శ్రీహరి, మౌళి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా నిలవండి

**మేయర్ స్రవంతి జయవర్ధన్ ని కోరిన పల్లాల శ్రీనివాసులు**



**నెల్లూరు, నవంబర్ 21 (జనస్వరం) :** నగర పాలక సంస్థలో పని చేస్తున్నటువంటి ఎస్సీ ఎస్టీల కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలని, వారికి అండగా నిలవాలని గురువారం నగర మేయర్ స్రవంతి జయవర్ధన్‌ని మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. పరిశుభ్రత లక్ష్యంగా ఎండనక, వాననక నిత్యం కష్టపడుతున్న కార్మికులకు అండగా నిలవాలని అలాగే వారికి వృత్తిరీత్యా రావలసిన సదుపాయాలను కల్పించాలని మేయర్ స్రవంతి జయవర్ధన్‌ని ఈ సందర్భంగా మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ కాకులూరి సీనయ్య, దళిత సీనియర్ నాయకులు గాలి మోష, సీనియర్ నాయకులు అబ్రహం, మైనార్టీ సీనియర్ నాయకులు రియాజ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు


# బీజేపీ క్రియాశీలక సభ్యత్వం 25 లోపు పూర్తి చేయాలి



**యలమంచిలి, నవంబర్ 21 (జనస్వరం) :** బీజేపీ పట్టణ సమావేశం పట్టణ అధ్యక్షులు రాజన సత్య నారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంకు ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వుడా రమేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ ప్రాథమిక సభ్యత్వం పూర్తి చేశారు. క్రియాశీలక సభ్యత్వం ఈ నెల 25 లోపు పూర్తి చేసి సంస్టాగత ఎన్నికలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కో కన్వీనర్ నక్క శివ శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టా దాసు బాబు, సీనియర్ నాయకులు పప్పు ఈశ్వరరావు, చరకం నాగేశ్వరావు, జి.రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు, కార్మికుల సమస్యలు కేంద్రం పరిష్కరించాలి

**సీఐటీయూ**



**యలమంచిలి, నవంబర్ 21 (జనస్వరం) :** కేంద్రంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు, కార్మికుల సమస్యలు పట్టడం లేదు. ప్రజలకు వ్యతిరేకమైన విధానాలు అమలు చేస్తుంది. కార్పొరేట్లకు లొంగి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది. అదే దారిలో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అదే విధానాల అమలు చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఈనెల 26న అనకాపల్లి నెహ్రూ చౌక్ వద్ద మహా ధర్నా జయప్రదం చేయాలంటూ. సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం యలమంచిలి పట్టణంలో ఫైర్ ఆఫీస్ కాలనీ, నెహ్రూ నగర్, ఎన్టీఆర్ కాలనీ, తులసి నగర్, కాకి వాని వీధి, పాత వీధి, ధర్మవరం, మిలటరీ కాలనీలలో ప్రచారం నిర్వహించి రైల్వే స్టేషన్ వెళ్ళు మార్గంలో కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి చింతకాయల శివాజీ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలని, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, 2021 లో రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా మూడు రైతు నల్ల చట్టలు రద్దు అయ్యాయి. డాక్టర్ ఎంఎస్ స్వామినాథం సిఫారసులు ప్రకారం సి.2+50 సూత్రాన్ని అమలు చేయడం లేదు. రైతులు చేసిన అప్పులు తీర్చలేక తట్టుకోలేక ఆత్మహత్య చేసుకునేటటువంటి పరిస్థితి కూడా ఏర్పడుతుంది. రైతులు పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చు కుటుంబ శ్రమ విలువకు మరో 50% కలిపి కనీసం మద్దతు ధర చట్టం చేయాలి. కౌలు రైతులకు యజమాని సంతకం లేకుండా గుర్తింపు కార్డులు రుణ సౌకర్యం అమలు చేయాలి. 2022 విద్యుత్తు సవరణ చట్టం రద్దు చేయాలి ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని రద్దు చేయాలి. జిల్లాలో మూసేసిన షుగర్ ఫ్యాక్టరీలు వెంటనే తెరిపించాలి. ఉపాధి హామీ పథకంలో 600 కూలి, 200 వందల రోజులు పని కల్పించాలి. పెరుగుతున్న నిత్యవసర ధరలు తగ్గించాలి. విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి. ప్రజలపై విద్యుత్ వారాల మోపదు. రైతులకు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు వెంటనే చెల్లించాలి. అసైన్మెంట్‌కి తరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా నిధులు రిక్షా కార్మికులకు కార్పొరేషన్ ద్వారా లోడ్ ఇప్పించి సబ్సిడీపై రిక్షాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# మీసాల స్వామిని దర్శించి తరించిన వృద్ధులు



**అన్నవరం, నవంబర్ 21 (జనస్వరం) :** విజయనగరం జిల్లాకు చెందిన రాహుల్ సౌరభ్ నిత్య అన్నదానం సత్రం సభ్యులు శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతం చేసుకుని దర్శించుకున్నారు. విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం వావిలవలస గ్రామం రాహు సౌరబ్ నిత్య అన్నదాన వృద్ధాశ్రమం నకు చెందిన 22 మంది నిరుపేద వృద్ధుల విన్నపం స్పందించి రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ పుణ్యక్షేత్రాలు దర్శించుకునేలా బస్ సౌకర్యం ఏర్పాటుచేశారు. కార్తీక మాసం సందర్భంగా పుణ్యక్షేత్రాలను దర్శించాలని కోరిక మేరకు ఎండోమెంట్ కమీషనర్ ప్రత్యేక ఏర్పాటుకు ఆదేశించడంతో సామాజిక సేవా కార్యకర్త, పాలురి సిద్ధార్థ ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రాలను దగ్గరుండి దర్శనం చేయిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటివారు భద్రాచలం, ద్వారకా తిరుమల, సింహాచలం, అరసవల్లితో గురువారం అన్నవరం క్షేత్రం సందర్శించినట్లు పాలూరి సిద్ధార్థ తెలిపారు. గురువారం సత్యనారాయణ స్వామి వ్రతం, దర్శనం, భోజన, ఉచిత వసతికై ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అన్నవరం దేవస్థానం ఈఓను అభినందించారు. అనాధ వృద్ధులకు ఉచిత బస్ సౌకర్యం, ఉచిత వసతి, దర్శనం, భోజనాలు ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చిన ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణకు పాలూరు సిద్ధార్థ (సామాజిక కార్యకర్త) కృతజ్ఞతలు తెలిపారు. చివరి మాజిలీలో గుడులు దర్శించాలనే ఆఖరి కోరిక తీర్చినటువంటి ఎండోమెంట్ కమిషనర్‌కు అనాధ వృద్ధులు రెండుచేతులు జోడించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మత్యకార దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట, నవంబరు 21 (జనస్వరం) :** వైసీపీ మత్స్యకార యువ నాయకులు బొడ్డు హరిబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ, కొర్లయ్యపేట బీచ్ వద్ద జరిగిన ఈ వేడుకల్లో బొడ్డు హరిబాబు వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి అందరికీ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా హరిబాబు మాట్లాడుతూ... వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలోని మత్స్యకారులఅందరికీ అనేక సంక్షేమ పథకాలు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ప్రతీ ఏటా క్రమం తప్పకుండా మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ నిధులు మంజూరు చేసి మత్స్యకారులను ఆదుకున్నారన్నారు. నేడు చంద్రబాబు పాలనలో ఇప్పటివరకూ రాష్ట్రంలోని మత్స్యకారులకు ఎటువంటి సంక్షేమ పథకాలు మంజూరు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోసా శ్రీను, మైలపల్లి కోటి, సూరాడ అజయ్, పేర్ల వాసు, చొక్కా అప్పలరాజు, సూరాడ నల్లబాబు, పిరమళ్ల అప్పలరాజు, చొక్కా అమ్మోరియ్య, మైలపల్లి శివాజీ, సూరాడ గోపి, సూరాడ అమ్మోరియ్య, బొడ్డు జాన్ కిషోర్, దైలపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

WWW.JANASWARAM.COM

జనస్వరం

# పారిశ్రామికవేత్త బి.వి.రామారావు సేవలు చిరస్మరణీయం

- సంస్మరణ కార్యక్రమంలో పలువురు వక్తలు
- 5న దివంగతులైన బి.వి.రామారావు
- నివాళులర్పించిన దాడి వీర భద్రరావు, చింతలపూడి వెంకటరామయ్య



**విశాఖపట్నం, నవంబర్ 21 (జనస్వరం) :** ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగు రాష్ట్రాలలో పారిశ్రామిక విప్లవానికి పునాదులు వేసిన వారిలో ఒకరైన బలుసు వెంకట రామారావుకు పలువురు నివాళులర్పించారు. బి.వి.రామారావు ఈనెల 5వ తేదీన వయోభారం కారణంగా దివంగతులైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన సంస్మరణ కార్యక్రమాన్ని పాత వెంకోజీపాలెం యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎమ్.వి.వి. ప్రెసిడెన్సీ ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. బి.వి.రామారావు కుమారుడు బి.వి.రామ్ నేతృత్వంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే చింతల పూడి వెంకటరామయ్య పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, ప్రముఖులు, పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగానికి బి.వి.రామారావు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అభివర్ణించారు. మంచి పరిపాలనా దక్షత, దూరదృష్టి కలిగిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని.. అందరికంటే ముందు 1994 లోనే బి.వి.రామారావు ఆకాంక్షించారన్నారు. ఆయన ఆకాంక్షలకు అనుగుణంగానే చంద్రబాబు నాయుడు (1995, 1999, 2014, 2024 సంవత్సరాలలో) నాలుగు సార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారన్నారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా బి.వి.రామారావు ఉపాధి కల్పించారని కొనియాడారు. అంతకుముందు బి.వి.రామారావు చిత్రపటానికి ఆయన సతీమణి బలుసు సతీ సావిత్రి, కుమారుడు బలుసు వెంకట రామ్,కోడలు రాధిక, మనవరాలు ధన్వి, కుమార్తె రామినేని వసంత లక్ష్మీ నివాళులు అర్పించారు.

## కులగణనతోనే బీసీల అభివృద్ధి, సంక్షేమం

**ఏపీ బీసీ సమన్వయ కమిటీ**



**నెల్లూరు, నవంబర్ 21 (జనస్వరం) :** రాష్ట్రంలో బీసీలు అభివృద్ధి సంక్షేమం సాధించాలంటే తప్పనిసరిగా కులగనన అవసరం ఎంతైనా ఉందని ఏపీ బీసీ సమన్వయ కమిటీ పేర్కొంది. నెల్లూరు నగరంలోని స్థానిక ముత్తుకూరు రోడ్డు ప్రాంతంలో ఉన్న రాదే గెస్ట్ ఇన్ లో గురువారం ఏపీ బీసీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర చైర్మన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ బీసీలు కులగలన సాధించాలంటే రాష్ట్రవ్యాప్తంగా బీసీలందరూ ఏకం కావాలని సూచించారు. గత 20 సంవత్సరాలుగా బీసీ కులగరణ విషయంలో ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలతోపాటు అందరికీ నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కేవలం 10 శాతం ఉన్న అగ్ర కులస్తులు పాలకులుగా ఉండడం చూస్తే, అదంతా బీసీల అవకతవకలు మాత్రమేనని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీసీ కులగలనా సాధించేవరకు బిసి కులాల వారందరూ ఏకధాటిగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం వచ్చిన రోజున, బీసీలందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో ఏపీ బీసీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 26 జిల్లాలలో జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకునేందుకు బీసీలందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. గురువారం నెల్లూరులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా చైర్మన్గా నాగ కిషోర్ ఎంపిక కావడంతో పాటు, జిల్లా కన్వీనర్ గా బాలాజీ ఎంపిక కావడం సంతోషకర విషయం అని అన్నారు. రాజ్యాధికారం కోసం ఏర్పాటు అయిన ఏపీ సమన్వయ కమిటీలో బీసీలందరూ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. ఎటువంటి స్వార్థం లేకుండానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో బీసీ కులగరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ కులగల జరిగినట్లయితే దామాస ప్రకారం రానున్న ఎన్నికలలో బీసీలు ప్రాతినిధ్య వహించే అవకాశం ఉంటుందన్నారు. ఉద్యమాలు అవసరమైన సందర్భంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసేందుకు బీసీలు ఐక్యతగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కులస్తుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిపై అధికారుల తీరుతో కళాకారులు ఆగ్రహం

**ఎఈఓ సర్దుబాటుతో శాంతించారు**




**అన్నవరం, నవంబర్ 21 (జనస్వరం) :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ దేవస్థానం కళామందిర్ వద్ద జరిగిన ఆధ్యాత్మిక భజన సమ్మేళనం అనంతరం వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన భజన కళాకారులతో పిఆర్ఓ రిసెప్షన్ సిబ్బంది చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందక కార్యాలయం ఎదుట రత్నగిరి స్వామి కీర్తనలతో 10 నిమషాలపాటు హోరెత్తించారు. సమాచారం తెలుసుకుని హుటాహుటిన ఆలయ ఎఈఓ కొండలరావు, పి.ఆర్.ఓ సూపరింటెంట్ బలువు వాసులు పలుసార్లు సర్దిచెప్పినా వినిపించుకోలేదు. సమాచారం ముందుగా తెలియపర్చినా ఈ ఓ పట్టించుకోలేదని సనాతన ధర్మాన్ని పాటించాలని రత్నగిరికి వచ్చే భజన బృంద గురువులకు గౌరవ భృతితో పాటు బృంద సబ్యులకు రానుపోను ఖర్చులు ఇప్పించాలని వినతి పత్రం ఇవ్వడానికి వస్తే భాద్యత గల దేవస్థానం ఈఓతో సహా డీసీ, ఏసీ, పి.ఆర్.ఓ.లు ఏ ఒక్కరు పత్తా లేకుండా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సందర్భంలో దేవస్థానం తరుపున తీసుకుంటామని ముందుకు వచ్చి ముఖిలిత హస్తాలుతో వివరించి చెప్పడంతో శాంతించి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు కళామందిర్ వద్ద జరిగిన ఆధ్యాత్మిక భజన సమ్మేళనంనకు పెద్ద ఎత్తున భజన కళాకారులు తరలివచ్చారు. తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు శ్రీ విజయ శంకర స్వామి సమక్షంలో గొల్లప్రోలు శ్రీ విజ్ఞాన బ్రహ్మానంద ఆశ్రమ పీఠాధిపతులు స్వామి నిర్భయానంద గురూజీ (కాకినాడ జిల్లా భజన కళాకారుల సంఘ అధ్యక్షులు) కాకినాడ జిల్లా అన్నమయ్య కళాక్షేత్రం సమన్వయకర్త సానా నూకరాజు నాయుడు ఆధ్వర్యంలో డిసెంబరు 11వ తేదిన జరగనున్న గీతాజయంతి సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించి ప్రసంగించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధక్షేత్రాలలో హరినామ సంకీర్తన జరగాలని అన్నమయ్య కళాక్షేత్రం నుంచి టిటిడి పరిపాలనా భవనం వరకు గీతాయాత్ర జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని కర్ణాటక, తమిళనాడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు ఖదిజ్ఞాసి రమణ, ఖదిజ్ఞాసి త్రిమూర్తులు భజన గురువులు, కళాకారులు, సుమారు 300 మంది పాల్గొన్నారు.

## ఫెమినా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ




**పాలకొల్లు, నవంబరు 21 (జనస్వరం) :** విద్యార్థులు క్రీడలలో ప్రత్యేక ఆసక్తి కలిగి ఉండాలని, పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాచేపల్లి ఉమ అన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరక దారుఢ్యం మెరుగు పరుచుకోవచ్చని ఆమె సూచించారు. గురువారం పాలకొల్లు జీవిఎస్వి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసే కార్యక్రమం హెచ్ఎం రాయపూడి భవాని ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ మాట్లాడుతూ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, పాఠశాల విద్యార్థులలో ప్రతిభా పాటవాలను పెంపొందించేలా అవిరళ కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీప్రసాద్ మాష్టారు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు రాయపూడి మాస్టారుకు రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ ను అందజేశారు. పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాచేపల్లి ఉమ, సెక్రటరీ ఇమ్మిడి లలిత, క్లబ్ సభ్యులు నంబూరి భాగ్యలక్ష్మి, కంచర్ల సుశీల, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్



**పిఠాపురం, నవంబర్ 21 (జనస్వరం) :** రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్గా పెంకే జగదీష్ను కూటమి ప్రభుత్వం నియమించిన సందర్భంగా జగదీష్, జనసేన నాయకులు గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పవన్ కళ్యాణ్ నివాసంలో పిఠాపురం నియోజవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ పదవి అందించినందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఇంచార్జి శ్రీనివాస్కి కృతజ్ఞతలు తెలియజేశారు

## దేశ ఉజ్వల భవిష్యత్తు, దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమం బీజేపీతోనే సాధ్యం

**బీజేపీ బాపట్ల జిల్లా పార్లమెంటు కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్**



**చీరాల, నవంబర్ 21 (జనస్వరం) :** దేశ ఉజ్వల భవిష్యత్తు, దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, బీజేపీతోనే సాధ్యమని పార్టీ బాపట్ల జిల్లా పార్లమెంటు కన్వీనర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు. బీజేపీ చీరాల కార్యాలయంలో, జరిగిన సంఘటన పర్వ్ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా బీజేపీ బాపట్ల జిల్లా పార్లమెంటు కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, బీజేపీ ప్రభుత్వంలో, ప్రపంచ దేశాలకు దీటుగా భారతదేశం అభివృద్ధి చెందిందన్నారు. భవిష్యత్తు భారతీయ జనతాపార్టీదే నన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సంఘటన పర్వ్ కార్యక్రమ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా కార్యదర్శి, క్రియాశీల సభ్యత్వ సహ ప్రముఖ్ కాకర్ల వెంకటేశ్వరరావు, బీజేపీ చీరాల అసెంబ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్, చీరాల పట్టణ అధ్యక్షులు నాగేశ్వరావు, చీరాల రూరల్ అధ్యక్షుడు జై శంకర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాశన మణికుమార్, బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ తడవర్తి చంద్రశేఖర్, యువమోర్చా నాయకులు వేముల వెంకటేష్, సీనియర్ నాయకులు నెల్లూరు బలరాం సింగ్, గంజి లక్ష్మయ్య, మహిళా నాయకురాలు జి.భవాని, బిట్రా శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కమిషనర్ ప్రత్యక్షంగా తనిఖీలు



**నెల్లూరు నవంబర్ 21 (జనస్వరం) :** నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ గోమతి నగర్ ప్రాంతంలో నాలుగు అంతస్తుల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం వారి నుంచి నిర్మాణ అనుమతులు పొంది, అంతకుమించి అదనంగా భవన నిర్మాణం జరిగినట్లు గుర్తించిన కమిషనర్ కార్పొరేషన్కు తనఖా ఉంచిన నాలుగవ అంతస్తును తాళం వేయడం జరిగింది. స్పెషల్ డ్రైవ్లో భాగంగా నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కమిషనర్ ప్రత్యక్షంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోమతి నగర్ ప్రాంతంలో కమర్షియల్ భవనం నిర్మాణంలో భారీగా నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు భవనానికి సంబంధించిన అసెస్మెంట్, ట్రేడ్ లైసెన్స్ ఇతర అనుమతులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై.ఓ.నందన్, డీ.సీ.పీ.పద్మజ,నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి సమద్ సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి





**నందిగామ, నవంబర్ 21 (జనస్వరం) :** నియోజికవర్గ ఇంఛార్జ్ మాదాల రమేష్ ఆధ్వర్యంలో సంఘటన పర్వ మీటింగ్ నిర్వహించారు. నందిగామ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, నందిగామ టౌన్ సభ్యత్వ ఇంచార్జ్, చందర్లపాడు మండల ఆర్ఓ (రిటర్నింగ్ ఆఫీసర్) డాక్టర్ తరుణ్ కాకాని, నందిగామ రూరల్ ఆర్ఓ పైలా సురేష్ పాల్గొని బూత్ కమిటీ ఏర్పాటు, మండల కమిటీ ఏర్పాటు, క్రియాశీలక సభ్యత్వ నమోదు, ప్రాథమిక సభ్యత్వ నమోదు విధి విధానాలు కూలంకుషంగా వివరించి వాటిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ఇవ్వటానికి పూనుకున్నారు. అందరూ కలిసికట్టుగా ఉండాలని, పార్టీ ని బలోపేతం చేసే విధంగా కార్యాచరణ ఇచ్చి, దిశా నిర్దేశం చేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వాలు, పార్టీ కార్యాచరణ, పార్టీ బలోపేత దిశా నిర్దేశ గురించి నందిగామ నియోజకవర్గ ఇన్చార్జి మాదల రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమైన సభ్యులకు పార్టీ రాబోయే రోజుల్లో పటిష్టం కాబోతుందని మీరు కూడా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సభ్యత్వం ఇన్చార్జి కాకాని తరుణ్. సభ్యత్వ ఆర్వో పైల సురేష్ . నియోజకవర్గ కన్వీనర్ తొర్లకొండ సీతారామయ్య. కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు మండల అధ్యక్షులు గంటా వెంకట్రావు గుప్తా బాలకృష్ణ. ఊటుకూరు మనోజ్. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సాంబశివరావు. బండారు కేదార్నాథ్ శర్మ. మునగంటి కామేశ్వరరావు. ఉటుకూరి సత్యనారాయణ. గోనెల సత్యనారాయణ. కొట్యూరు సుందరావు. తులసి కృష్ణ. ఎర్ర గొర్ల లక్ష్మణ్. రమాదేవి. సూర్యదేవర రాము తదితరులు పాల్గొన్నారు.

## స్వామి మొక్కు తీర్చుకుంటున్న పాదయాత్ర భక్తులు



**అన్నవరం. నవంబర్ 21 (జనస్వరం) :** రత్నగిరి మీసాల స్వామి మొక్కులు తీర్చుకునే భక్తులు పెద్ద ఎత్తున పాదయాత్రగా సైకిల్పై తరలివస్తున్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా వేమవరం గ్రామానికి చెందిన 15 మంది మహిళలు గురువారం పాదయాత్రగా శృంగ వృక్షం, గోపాలపట్నం మీదుగా అన్నవరం చేరుకుని మెట్ల మార్గం ద్వారా రత్నగిరికి చేరుకుని మొక్కు తీర్చుకున్నారు. ఆయా గ్రామాలనుండీ పాదయాత్రగా స్వామి మొక్కులు తీర్చుకునే వారు కార్తీకమాసంలో ఎక్కువ తరలి వస్తుండడం విశేషం. పాదయాత్రగా వచ్చే వారికి స్వామివారి స్పెషల్ దర్శనం చేయించాలని కోరుకుంటున్నారు.

## పాయకరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ



**పాయకరావుపేట, నవంబరు 21 (జనస్వరం) :** విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి గురువారం పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని పలు ఫైళ్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా స్థానిక పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. వివిధ పనులు, అవసరాలు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డిఎస్పీ జిఆర్ఆర్ మోహన్, పాయకరావుపేట ఇన్స్పెటర్ గంట్లాన అప్పన్న, ఎస్ఐలు లొడ్డు రామకృష్ణ, జుత్తు పురుషోత్తమ్, ఉగ్గిరంగి రాజారావు, ఎఎస్ఐ జెర్రిపోతుల గోవిందరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.